


# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY

PUBLISHED FROM KURNOOL | ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి | ఆదివారం 13 జూన్ 2021 | సంపుటి : 02 | సంచిక :326 | పేజీలు : 4 | వెల : రూ 3-00


## ప్రమాదం జరిగితే గాని మేల్కొనని విద్యుత్ అధికారులు

కౌతాళం మండల పరిధిలో ని బడినేహల్ నుంచి కుంటానహల్ వెళ్లే రహదారి లో రోడ్డు పక్కనే విద్యుత్ స్తంభాము వంగిపోయి ప్రమాదానికి గురి కాచున్నది రైతులు పంట పొలంలో వెళ్లే టప్పుడు ఏ క్షణానైన ప్రమాదానికి గురి కావచ్చు మండలం లో అక్కడక్కడా విద్యుత్ స్తంభాలు అతి భయంకర నికి దారితీస్తున్నాయి. విద్యుత్ అధికారులు మాత్రం ప్రమాదం జరిగేంత వరకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం లో విఫలమవుతున్నారు. అధికారులు స్పందించి వెంటనే కుంటానహల్ నుంచి 2 కిలోమీటర్ల దూరంలో విద్యుత్ స్తంభం నెలకోరుగుటకు సిద్ధం గా ఉన్నది ముందస్తు చర్యలు తీసుకోవాలని పొలం యజమానులు, గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## భారత దేశ యుద్ధాల చరిత్ర రహస్య పత్రాల వెల్లడికి అనుమతి

న్యూఢిల్లీ : భారత దేశ యుద్ధాల చరిత్ర, సైనిక కార్యకలాపాల రహస్య పత్రాలను ప్రజలకు అందుబాటులోకి తేవడానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ శనివారం అనుమతి ఇచ్చారు. వీటిని సురక్షితంగా భద్రపరచడం, రహస్యంగా ఉన్నవాటిని బహిరంగపరచడం, వర్గీకరణల ప్రకారం కూర్పు, ప్రచురణలకు అనుమతి లభించింది. రక్షణ మంత్రిత్వ శాఖ శనివారం వెల్లడించిన వివరాల ప్రకారం, భారత దేశంలో జరిగిన యుద్ధాల చరిత్ర, సైనిక కార్యకలాపాలు, యుద్ధాల సమయంలో రాసిన డైరీలు, లేఖలు, కార్యకలాపాల రికార్డ్ పుస్తకాలు వంటివాటిని రక్షణ మంత్రిత్వ శాఖలోని వివిధ సంస్థలు చరిత్ర విభాగానికి బదిలీ చేస్తాయి. వీటిని చరిత్ర విభాగం సురక్షితంగా భద్రపరచడంతోపాటు చరిత్రను రాస్తుంది. యుద్ధాల చరిత్రను సంకలనం చేయడం, ప్రచురించడానికి అనుమతులు సంపాదించడం, ప్రచురించడం వంటి కార్యకలాపాల్లో ఇతర శాఖలతో చరిత్ర విభాగం సమన్వయంతో పని చేయాలి. ఈ



విధానం ప్రకారం, సాధారణంగా రికార్డులను 25 ఏళ్ళలో బహిరంగపరచాలి. 25 ఏళ్ళకు పైబడిన రికార్డులను ఆర్కైవల్ నిపుణులు మదింపు చేసి, యుద్ధం/కార్యకలాపాల చరిత్రలను సంకలనం చేసిన తర్వాత వాటిని జాతీయ ప్రాచీన దస్తావేజుల భాండాగారం (నేషనల్ ఆర్కైవ్స్ ఆఫ్ ఇండియా)కు బదిలీ చేయాలి. యుద్ధం/కార్యకలాపాల చరిత్రల సంకలనం, ప్రచురణలకు నిర్దిష్ట గడువులను నిర్దేశించినట్లు రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ చరిత్రల సంకలనం కోసం రక్షణ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి నేతృత్వంలో ఓ కమిటీని ఏర్పాటు చేస్తారు. ఈ కమిటీలో త్రివిధ దళాల ప్రతినిధులు, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, కేంద్ర హోం మంత్రిత్వ శాఖ, ఇతర వ్యవస్థల ప్రతినిధులు, ప్రముఖ సైనిక చరిత్రకారులు (అవసరమైతే) ఉంటారు.

## కరోనా మెడిసిన్స్, పరికరాలపై పన్నులు తగ్గింపు



హైదరాబాద్: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆధ్వర్యంలో 44వ జీఎస్టీ మండలి సమావేశం శనివారం జరిగింది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగిన ఈ సమావేశానికి రాష్ట్రం తరపున ఆర్థిక మంత్రి హరీశ్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్, వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ నీతూప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కొవిడ్ అత్యవసర వస్తువులు, బ్లాక్ ఫంగస్ మందులపై పన్ను రేట్ల తగ్గింపు, ఆక్సిజన్, ఆక్సీమీటర్లు, శానిటైజర్లు, వెంటిలేటర్లతో సహా పలు ఇతర వస్తువులపై జీఎస్టీ రాయితీ ఇచ్చే అంశాలను గుర్తించి చర్చించారు. సమావేశం ముగిసిన అనంతరం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మీడియాతో మాట్లాడారు. జీఎస్టీ మండలి సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు ఆమె వెల్లడించారు. కరోనా మెడిసిన్స్, పరికరాలపై పన్నులను తగ్గిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకున్నది. బ్లాక్ ఫంగస్ చికిత్సలో వాడే రెండు ఔషధాలు ఆంఫోటెరిసిన్ బీ, టోసిలిజుమాబ్‌కు జీఎస్టీ మినహాయింపు ఇచ్చారు. రెమ్‌డెసివిర్‌పై పన్ను 12 నుంచి 5 శాతానికి తగ్గించారు. అంబులెన్స్ సేవలపై జీఎస్టీ 28 శాతం నుంచి 12 శాతానికి తగ్గించారు. వ్యాక్సినే షన్‌పై జీఎస్టీ 5 శాతం యథాతథంగా ఉంచారు. ఆక్సిజన్ యూనిట్లు, ఉత్పత్తి యంత్రాలపై జీఎస్టీ తగ్గించారు. కొవిడ్ మెడిసిన్స్, టెస్టింగ్ కిట్లు, పల్స్ ఆక్సీమీ టర్లపై జీఎస్టీ తగ్గించారు. ఆక్సిజన్, మాస్కు, కొవిడ్ టెస్టు కిట్లు, పల్స్ ఆక్సిమీటర్లు, వెంటిలేటర్లపై జీఎస్టీ 12 నుంచి 5 శాతానికి తగ్గించారు. కొత్త ధరలు సెప్టెంబర్ నెలఖారు వరకు అమల్లో ఉంటాయి అని నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు.

## ఉగ్రవాదుల కాల్పుల్లో ఇద్దరు సైనికులు, ఇద్దరు పౌరుల మృతి

న్యూ ఢిల్లీ జూన్ 12 జమ్మూకాశ్మీర్‌లో మరోసారి ఉగ్రవాదులు రెచ్చిపోయారు. బారాముల్లా జిల్లాలోని సోపోర్ పట్టణంలో శనివారం జరిగిన కాల్పుల్లో ఇద్దరు సైనికులు, మరో ఇద్దరు పౌరులు మరణించారు. మరో ఇద్దరు పోలీసులు, ఓ పౌరుడికి గాయాలైనట్లు సమాచారం. ఉత్తర కాశ్మీర్‌లోని సోపూర్‌లోని అరంపోరా ప్రాంతంలో పోలీసులు, సీఆర్‌పీఎఫ్ సంయుక్త బలగాలపై ఉగ్రవాదులు కాల్పులు జరిపినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఉగ్రవాదులను పట్టుకునేందుకు భద్రతా బలగాలు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టాయి. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది. అయితే, దాడి వెనుక పాక్‌కు చెందిన ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా ఉందని అధికార వర్గాలు పేర్కొన్నాయి.

## నాపై అనర్హత వేటు వేయడం సాధ్యం కాదు: రఘురామ



ఢిల్లీ: వైసీపీ నర్సాపురం ఎంపీ కనుమూరి రఘురామకృష్ణంరాజు పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు ఆ పార్టీ చీఫ్ విప్ మార్గాని భరత్ శుక్రవారం ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ విషయంపై ఎంపీ రఘురామ స్పందించారు. శనివారం రఘురామ మీడియాతో మాట్లాడుతూ.. తనపై వైసీపీ ప్రభుత్వం అనర్హత వేటు వేయడం సాధ్యం కాదన్నారు. తాను ఏ పార్టీతోనూ జట్టుకట్టలేదని స్పష్టం చేశారు. అధికార పార్టీ కార్యకలాపాలకు విరుద్ధంగా వ్యవహరించలేదని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ ఫలితాల అమల్లో లోపాలను మాత్రమే ప్రస్తావించానన్నారు. కొంతమంది తప్పుడు వ్యక్తుల నుంచి పార్టీని కాపాడుకునే ప్రయత్నం చేశానన్నారు. వాస్తవాలు ఎప్పటికైనా బయటకు వస్తాయని రఘురామ తెలిపారు. తనపై దాడి చేసిన వారి విషయంలో మరోసారి ప్రివిలైజ్ మోషన్ ఇస్తానని రఘురామ తెలిపారు. తనపై ఈనెల 10వ తేదీన ఫిర్యాదు చేసి 11వ తేదీన ఫిర్యాదు చేసినట్లుగా కొంతమంది ప్రచారం చేస్తున్నారని రఘురామ మండిపడ్డారు. హోంమంత్రి సుచరిత, సీఎం జగన్‌ని కలిశాకే కొంతమంది నాయకులు ఇలా ఫిర్యాదు చేసినట్లు చెబుతున్నారన్నారు. తనపై అనర్హత వేటుపై ఇప్పటికే నాలుగైదు సార్లు ఫిర్యాదు చేశారని రఘురామ తెలిపారు.

## జగనన్న పచ్చతోరణం పథకంపై మంత్రి పెద్దిరెడ్డి సమీక్ష

తిరుపతి: జగనన్న పచ్చతోరణం పథకంపై జిల్లా అధికారులతో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో జగనన్న పచ్చతోరణం కార్యక్రమం ప్రయోగాత్మకంగా అమలు చేస్తామన్నారు. గ్రామాలను పచ్చదనంగా మారుస్తున్నామని... గ్రామాల్లో చెట్లను పెంచే బాధ్యతను సర్పంచులకు అప్పచెబుతున్నామని



తెలిపారు. సర్పంచులు నిర్లక్ష్యం వహిస్తే వారిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జగనన్న పచ్చతోరణంతో రాష్ట్రాన్ని పచ్చదనంతో నింపేస్తామన్నారు. మొక్కలు నాటడంతో పాటు సంరక్షించే బాధ్యత సర్పంచులకు అప్పచెపుతామని చెప్పారు. మూడు నెలల తర్వాత చిత్తూరు జిల్లాలో జగనన్న పచ్చతోరణం అమలు తీరును రాష్ట్ర వ్యాప్తంగా అధికారులకు వివరిస్తామన్నారు. మామిడి ధరలపై మంత్రి పెద్దిరెడ్డి స్పందిస్తూ..."నేను రైతును..రైతు కష్టాలు నాకు తెలుసు. మామిడి రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుంది. మామిడికి గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రయత్నిస్తున్నాం. గత ప్రభుత్వ హయాంలో జరిగిన నరేగా పనులపై విచారణ జరుగుతోంది. ఇప్పటికే 5 లక్షల లోపు పెండింగ్లో ఉన్న నరేగా బిల్లులు చెల్లించాం. మిగిలిన పనులకు విజిలెన్స్ నివేదిక రాగానే చెల్లిస్తాం. చంద్రబాబు చేసే ఆరోపణలు పట్టించుకోవాల్సిన అవసరం లేదు" అని మంత్రి తెలిపారు.

## జగన్ తుగ్లక్‌ను అనుసరిస్తున్నారు: జవహర్

అమరావతి: జగన్ పాలనలో తుగ్లక్‌ను, పన్నుల వసూళ్లలో కత్బుద్దీన్ ఐబక్‌ను అనుసరిస్తున్నారని మాజీమంత్రి, తెలుగుదేశం సీనియర్ నేత జవహర్ ఎద్దేవా చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నీటి, ఆస్తి, విలువాధారిత ఆస్తిపన్నుల్లకు పోనూ ఇక మిగిలింది జుట్టు పన్ను(జిజియా) దానికి సిద్ధపడాలని సెటైర్లు వేశారు. బెయిల్ రద్దు చేయించుకోవడంపై ఉన్న శ్రద్ధ రాష్ట్ర సమస్యలపై జగన్‌కు లేదన్నారు. అమ్మకాలు తాకట్టులపై ఉన్న శ్రద్ధ రాష్ట్ర ప్రయోజనాలపై లేదని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రజలకు వాస్తవాలను చెప్పాలని డిమాండ్ చేశారు. సంక్షేమం అంటే పప్పు బెల్లాలు కాదు.. వ్యక్తి స్వయం సమృద్ధి కావాలన్నారు. పేరుకే దళిత కార్పొరేషన్లు అన్నారు. ఇంతవరకు మాల కార్పోరేషన్ మనుగడలేదని చెప్పారు. మోసపు వాగ్ధానాలతో జగన్ కాలక్షేపం చేస్తున్నారని అదే రాష్ట్రానికి శాపంగా మారిందని జవహర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.



## ప్రతిపక్షంలో ఒకలా.. అధికారంలోకి వచ్చాక మరోలా జగన్ తీరు : దేవినేని ఉమ

అమరావతి: వైసీపీ ప్రభుత్వం, సీఎం జగన్‌పై మాజీమంత్రి, తెలుగుదేశం సీనియర్ నేత దేవినేని ఉమ ట్విట్టర్ వేదికగా తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రతిపక్షంలో



ఒకలా..అధికారంలోకి వచ్చాక మరోలా జగన్ తీరు ఉందని మండిపడ్డారు. పోలవరం ప్రాజెక్ట నిర్వాసితులను ముంపున పడేసేలా వైసీపీ ప్రభుత్వ చర్యలు ఉన్నాయన్నారు. గృహ నిర్మాణంలో పురోగతి లేదన్నారు. నిర్వాసితులకు పరిహారం లేదు, వారిని తరలించేదీ లేదని చెప్పారు. మార్చికే ఇస్తామన్న సహాయ, పునరావాస నిధులు రూ. 2,748 కోట్లకు దిక్కులేదన్నారు. నిర్వాసితులపై జగన్‌కు ఎందుకంతా నిర్లక్ష్యమని దేవినేని ఉమ ట్విట్టర్ వేదికగా ప్రశ్నించారు.

## కబ్జాలను కప్పిపుచ్చుకునేందుకే టీడీపీ నేతల దుష్ప్రచారం

విశాఖపట్నం: విశాఖ అభివృద్ధిని చూసి టీడీపీ నేతలు ఓర్వలేకపోతున్నారని వైఎస్ఆర్‌సీపీ విశాఖ నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్ దుయ్యబట్టారు. విశాఖలో ప్రభుత్వ భూములను కబ్జా చేసింది టీడీపీ నేతలే అని ఆరోపించారు. కబ్జా చేసిన భూములను వెనక్కి తీసుకుంటే విమర్శలు చేస్తారా? అంటూ ఆయన ప్రశ్నించారు. దమ్ము, ధైర్యం ఉంటే కబ్జా చేయలేదని టీడీపీ నేతలు నిరూపించుకోవాలని ఆయన సవాలు



విసిరారు. ఇక విశాఖ ఉత్తర నియోజకవర్గం ఇంఛార్జ్ కేకే రాజు మాట్లాడుతూ.. పేదల సొంతింటి కలను సీఎం వైఎస్ జగన్ నెరవేరుస్తున్నారని ప్రశంసించారు. కబ్జాలను కప్పిపుచ్చుకునేందుకే టీడీపీ నేతల దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఘాటుగా స్పందించారు. టీడీపీ అయిదేళ్ల పాలనలో విశాఖ భూములు దోచుకున్నారని విరుచుకుపడ్డారు. భీమిలి.. గాజువాక.. పెందుర్తి.. అనకాపల్లి పరిసరాల్లో వందల ఎకరాలు అన్యాక్రాంతం చేశారని పేర్కొన్నారు. టీడీపీ నగర అధ్యక్షుడు పల్లా శ్రీను అరవై ఎకరాలు కబ్జా నిజం కాదా అని ఆయన ప్రశ్నించారు. స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల కోసం దొంగ దీక్షలు చేసే పల్లా శ్రీను స్టీల్ ప్లాంట్ భూములు కబ్జా చేసి కార్మికులను మోసగించారని దుయ్యబట్టారు. తుంగ్లాం....కాపు జగ్గారావు పేటలో పల్లా శ్రీను భూ దందా అందరికీ తెలిసిందేనని అన్నారు.

## నవరత్నాల పేరుతో నవరత్న ఆయిల్ రాశారు: కొల్లురవీంద్ర

అమరావతి: ముఖ్యమంత్రి జగన్ నవరత్నాల పేరుతో ప్రజలకు నవరత్న ఆయిల్ రాశాకరి మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ పన్నుల పేరుతో ప్రజలను దోచుకుంటున్నారని ఆరోపించారు. ప్రతిపక్షంలో ఉండగా పెట్రోల్, డీజిల్ ధరలపై అసెంబ్లీలో మొసలి కన్నీరు కార్చారని... మరి ఇప్పుడు ఎలా పెంచారని ప్రశ్నించారు. రాష్ట్ర వాటా తగ్గించుకుంటే పెట్రోల్, డీజిల్ రేటు తగ్గించుకోవచ్చు కదా అని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు ఓట్లు వేసి గెలించారని వారికి పన్నుల బాదుడు బహుమతిగా ఇస్తున్నారా అని నిలదీశారు. మంత్రి



బొత్స సత్యనారాయణ ఇంటి పన్నులు 15 శాతామేగా పెంచుతున్నామని చెబుతున్నారని... 15 శాతం అంటే మీకు తక్కువగా కనిపిస్తుందా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పథకాల పేరుతో ప్రజలకు ఎరా వేసి పన్నుల పేరుతో లూటీ చేస్తున్నారని ఆయన అన్నారు. మంత్రి పేర్ని నాని పన్నులు పెంచడం లేదని అంటున్నారని... మచిలీపట్నం మున్సిపల్ కార్యాలయంలో తమ పుత్రరత్నం సమీక్షలు చేయడం ఏంటి అని ప్రశ్నించారు. మచిలీపట్నంలో వైసీపీ నాయకులు షాడో మంత్రులుగా వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యానించారు. వైసీపీ నేతలు తిరుపతి ఉప ఎన్నికల ప్రచారం కోసం మచిలీపట్నం నుంచి కార్యకర్తలను తరలించడం వల్ల బందరులో కరోనా కేసులు పెరిగాయన్నారు. మంత్రి పేర్ని నాని వల్లే మచిలీపట్నంలో చాలామంది కరోనాతో చనిపోయారని ఆరోపించారు. మచిలీపట్నం ప్రభుత్వం హాస్పిటల్‌లో ఆక్సిజన్ అందక ఒక్క గంటలో 6 మంది చనిపోయారని తెలిపారు. షాడో మంత్రులుగా వ్యవహరిస్తున్న వైసీపీ నేతలు మంగలేరులో మట్టి అమ్ముకుంటున్నారని విమర్శించారు. బందరులో డ్రైనేజీలో మురుగు తీస్తున్నారని.. ఆ పనులకు టెండర్లు పిలిచారా అని ప్రశ్నించారు. "మంత్రి గారి కుమారుడు సచివాలయం ప్రారంభించడం ఏంటి?.. అది ప్రభుత్వ కార్యాలయమా?... వైసీపీ కార్యాలయమా?" అని అడిగారు. కరోనా సమయంలో ఆదాయం లేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం ప్రజలపై పన్నులు వేయడం సరికాదన్నారు. కేంద్రం ఇచ్చే అప్పు కోసం ముఖ్యమంత్రి జగన్ ప్రజలపై ఆర్థిక భారం మోపుతున్నారని మండిపడ్డారు. పెంచిన పన్నులను రద్దు చేయాలని.. లేనిపక్షంలో ప్రజలను కలుపుకుని ఉద్యమం చేస్తామని కొల్లురవీంద్ర హెచ్చరించారు.

## ఏపీలో కొత్తగా 6,952 కరోనా కేసులు

అమరావతి : గత 24 గంటల్లో ఆంధ్రప్రదేశ్‌లో 1,08,616 మందికి కరోనా పరీక్షలు నిర్వహించగా 6,952 మందికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 18,03,074 మందికి కరోనా వైరస్ సోకింది. నిన్న ఒక్కరోజే కరోనా బారిన పడి 58 మంది మృత్యువాతపడ్డారు. దీంతో మొత్తం మరణాల సంఖ్య 11,882కు చేరింది. గడిచిన 24 గంటల్లో 11,577 మంది కోవిడ్ నుంచి కోలుకుని క్షేమంగా డిశ్చార్జ్ అవ్వగా, ఇప్పటివరకు 16 లక్షల 96 వేల 880 మంది డిశ్చార్జ్ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ శనివారం కరోనాపై హెల్త్ బులెటిన్ విడుదల చేసింది. ఏపీలో ప్రస్తుతం 91,417 యాక్టివ్ కేసులు ఉన్నాయి. రాష్ట్రంలో నేటి వరకు 2,03,48,106 కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.

# సంపాదకీయం

ఆదివారం 13 జూన్ 2021

## డిజిటల్ ఎకానమీ ఆశలు గల్లంతేనా

దేశంలో ప్రజలకు , ప్రభుత్వానికి మధ్య టామ్ అండ్ జెర్రీ గేమ్ నడుస్తోంది. కరోనా విపత్కర పరిస్థితుల్లో ప్రభుత్వాన్ని ప్రజలు పెద్దగా విశ్వసించడం లేదు. వారు అందించే సాయం పూర్తిగా తమకు దక్కుతుందనీ భావించడం లేదు. పేద వర్గాల సంగతి పక్కన పెడితే మధ్యతరగతి ప్రజలు తమ ఏర్పాట్లు తాము చేసుకుంటున్నారు. గడచిన ఏడాది కాలంగా నగదు చెలామణి విపరీతంగా పెరిగినట్లు రిజర్వ్ బ్యాంకు అధ్యయనం వెల్లడిస్తోంది. బ్యాంకుల నుంచి తీసి మరీ ప్రజలు సొమ్మును ఇళ్లల్లో దాచుకుంటున్నారు. అదే సమయంలో ఆన్ లైన్ క్రయవిక్రయాలూ పెరిగాయి. ప్రజలు ఎంత జాగ్రత్తలు పాటిస్తున్నా, ప్రభుత్వాలు మాత్రం తమ వంతు పన్నుల రూపంలో యథేచ్ఛగా వడ్డనలు కొనసాగిస్తున్నాయి. అయితే విచిత్రమైన విషయం ఏమిటంటే కొనుగోళ్లకు కాకుండా ప్రజలు నగదును ముందు జాగ్రత్త గా ఇళ్లల్లో పెద్దమొత్తాల్లో ఉంచుకోవడం విశేషం. లాక్ డౌన్ లు, బ్యాంకుల పనివేళల్లో మార్పులు, వైద్యానికి ఆసుపత్రులు క్యాష్ డిమాండ్ చేయడం వంటి రకరకాల కారణాలతో క్యాష్ నిల్వలు ఇళ్లల్లో పెరుగుతున్నాయి. అయినప్పటికీ చాలా జాగ్రత్తగా ఖర్చు పెడుతున్నారు. చెల్లింపులు ఆన్ లైన్ లో చేస్తూ తమ వద్ద ఉన్న డబ్బును భద్రంగా చూసుకుంటున్నారు. ప్రభుత్వ పన్నుల ఆదాయానికి ఢోకా ఉండటం లేదు.ఇంతటి తీవ్రమైన పరిస్థితిలో భారత్ ఎలా తట్టుకుంటోందనేది ప్రపంచ దేశాలకు అర్థం కావడం లేదు. ప్రపంచంలోని పెద్ద ఆర్థిక వ్యవస్థలన్నీ తలకిందులై పోయాయి. అక్కడ ప్రజలకు ప్రభుత్వాలే నేరుగా డబ్బులు చెల్లిస్తున్నా ఇంకా కుదుట పడలేదు. భారత్ లో ప్రభుత్వం నుంచి ప్రజలకు అందిన సాయం తూతూ మంత్రమే. అయినా దేశంలో అరాచక పరిస్థితులు ఏర్పడలేదు. దీనికి ప్రజల గొప్పతనమే కారణం. అమెరికా వంటి దేశంలో సబ్ ప్రైమ్ సంక్షోభం వంటివి ఏర్పడినప్పుడూ , ప్రపంచంలో ఆర్థిక మందగమనం వచ్చినప్పుడు సైతం భారత్ తనను తాను సంభాళించుకోగలిగింది. ప్రజల్లో ఉండే పొదుపు, ఇంకా పాశ్చాత్య దేశాల తరహాలో అప్పు చేసి పప్పు కూడు తరహా కన్స్యూమరిజం పెరగకపోవడమే ఇందుకు కారణం. ఆర్థిక వ్యవస్థను పెంచాలి. పన్నులు రాబట్టుకోవాలనే యావలో ప్రభుత్వమే ఒక రకంగా ప్రజలను తప్పుదారి పట్టించేందుకు చూస్తోంది. కన్స్యూమరిజం పెంచేందుకు తనవంతు ప్రయత్నిస్తోంది. కానీ ప్రజల్లో మధ్యతరగతి వర్గాలు కుటుంబాలు కుప్పకూలిపోకుండా తీసుకుంటున్న ముందస్తు పొదుపుతో విపత్కర సమయాల్లో బయటపడుతున్నారు.ప్రభుత్వాలను పోషించే ప్రజలు ఈ పరిస్థితుల్లోనూ ప్రభుత్వ ఖజానాను నింపుతున్నారు. పొదుపు సొమ్ముతో కుటుంబాలను గడుపుకుంటున్నా పన్నుల భారం మాత్రం తగ్గలేదు. నెలవారీ జీఎస్టీ పన్నుల వసూళ్లు దేశవ్యాప్తంగా లక్ష కోట్ల రూపాయలు యథావిధిగా వసూలు అవుతున్నాయి. ఇందులో ఎటువంటి మినహాయింపులు లేకుండా , మొహమాటాలకు పోకుండా ప్రభుత్వాలు ముక్కుపిండి వసూలు చేస్తున్నాయి. అదే విధంగా అధిక పన్నుల ద్వారాపెట్రోలియం ఉత్పత్తుల అమ్మకాల రూపంలోనూ, మద్యం అమ్మకాల రూపంలోనూ నెలవారీ మరో లక్ష కోట్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఖజానాలకు చేరుతున్నాయి. నిన్నామొన్నటివరకూ వాక్సిన్ల వంటి అత్యవసర విషయాలపైనా కేంద్రం, రాష్ట్రాలు తగవులాడుకున్నాయి. ప్రజల పన్నులతో తిరిగి వారికి సేవలందించేందుకే కొట్టాడుకున్నాయి. అమెరికా వంటి పెట్టుబడి దారీ దేశంలోనూ ఈ రకమైన దురవస్థ లేదు. ప్రజల మీద ఆధారపడి బతుకుతున్న ప్రభుత్వ యంత్రాంగాలు తామేదో ధర్మానికి చేస్తున్నామనే భ్రమలో ఉండటము, తమ దయాదాక్షిణ్యాలపైనే ప్రజలు ఆధారపడ్డారనుకోవడం విచిత్రం.2016లో నోట్ల రద్దు తర్వాత ప్రజల ఆలోచన విధానంలో మార్పు వచ్చింది. ప్రభుత్వ ఆర్థిక నిర్ణయాల పట్ల విశ్వాసం కోల్పోయారు. బ్లాక్ మనీ బయటికి వస్తుంది. ఆన్ లైన్ చెల్లింపులు పెరిగి, డిజిటల్ ఎకానమీ పెరుగుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. కానీ రివర్స్ గేర్ లో సాగుతోంది. 2016లో నోట్ల రద్దు సమయానికి దాదాపు 20 లక్షల కోట్ల రూపాయల మేరకు నగదు చెలామణిలో ఉంది. కానీ తాజా అంచనాల ప్రకారం ఇది 30 లక్షల కోట్ల రూపాయల దరిదాపులకు చేరుకుంది. మొత్తం దేశ స్థూల జాతీయోత్పత్తిలో నగదు చెలామణి రికార్డు స్థాయిలో పదిహేను శాతం వరకూ విస్తరించింది. నోట్ల రద్దు సమయానికి ఇది 12 శాతం మాత్రమే ఉండేది. ఆన్ లైన్ చెల్లింపులు 50శాతం మేరకు పెరిగినప్పటికీ ప్రజలు డబ్బు నిల్వలను కూడా పెంచుకుంటున్నారు. ప్రభుత్వ నిర్ణయాల వల్ల తమకు ఇబ్బంది రాకుండా చేసుకునేందుకే ముందుజాగ్రత్తగానే ఇలా చేస్తున్నారని ఆర్థిక వేత్తలు చెబుతున్నారు. బ్లాక్ మనీ తగ్గిపోతుంది. ఇక దేశం మొత్తం డిజిటల్ ఎకానమీ విస్తరిస్తుందని ప్రభుత్వం పెట్టుకున్న భ్రమలు పటాపంచలైపోయాయి.

# ఆపరేషన్ జీవీఎంసీ

విశాఖపట్టణం, జూన్ 12, (న్యూస్ పల్స్)శాఖ కార్పోరేషన్ ఏపీలోనే అతి పెద్దది. దాదాపు వంద వార్డులు కలిగిన ఈ కార్పోరేషన్ మెగా సిటీకి గుండె కాయ లాంటిది. విశాఖ సిటీలో అభివృద్ధి కార్యక్రమాలు జరగాలి అంటే కార్పోరేషన్ ఆమోద ముద్ర పడాల్సిందే. మూడు నెలల క్రితం జరిగిన జీవీఎంసీ ఎన్నికల్లో వైసీపీ విజయాన్ని సాధించి కార్పోరేషన్ మీద జెండా ఎగరేసింది. అంతే కాదు, విశాఖ పాలనను తన స్వాధీనంలోకి తెచ్చుకుంది. వైసీపీకి ఇది అవసరం. ఎందుకంటే విశాఖ పరిపాలనా రాజధానిగా త్వరలో మారబోతోంది. దాంతో జీవీఎంసీ లో పవర్ లో ఉండడం అన్నది కలసి వస్తున్న విషయం.ఇదిలా ఉంటే విశాఖ కార్పోరేషన్ లో వైసీపీ మొత్తం 98 వార్డులకు గానూ 80కి పైగా గెలుచుకోవాలని టార్గెట్ పెట్టుకుంది. టీడీపీని డజన్ సీట్లకు మాత్రమే పరిమితం చేయాలని కూడా ప్లాన్ వేసింది. కానీ అనూహ్యంగా ముందుకు వచ్చిన విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశం టీడీపీకి లాభించింది. దాంతో ముప్పయి వార్డులు దాకా టీడీపీ పరం అయ్యాయి. వైసీపీకి చూస్తే 58 వార్డులతో బొటాబొటీ మెజారిటీ దక్కింది. దాంతో ఇపుడు జీవీఎంసీలో బలమైన ప్రతిపక్షంగా టీడీపీ ప్రతీ దానికీ మోకాలడ్డే పరిస్థితి ఉంది.విశాఖలో ముడసర్లోవ ప్రాంతంలో ఖాళీ స్థలంలో అద్భుతమైన పార్కుని నిర్మించాలని వైసీపీ ప్రణాళికలు రచిస్తోంది. అయితే కౌన్సిల్ లో దీని మీద తీర్మానం చేయనీయకుండా టీడీపీ అడ్డుకుంది. పార్క్ నిర్మాణం వెనక వైసీపీ స్వార్ధం ఉందంటూ టీడీపీ దుమ్మెత్తిపోస్తోంది. ఈ నేపధ్యంలో తమ దూకుడు సాగాలంటే ఆపరేషన్ అపోజిషన్ కి రెడీ కావాల్సిందే అన్న ఆలోచనలో వైసీపీ ఉందని టాక్. ఇందులో భాగంగా ఇప్పటికే ఇండిపెండెంట్ల మీద వైసీపీ కన్నేసింది. తాజాగా ముగ్గురు ఇండిపెండెంట్ కార్పోరేటర్లు విల్లూరి భాస్కరరావు, కందుల నాగరాజు, సాధిక్ విజయసాయిరెడ్డి సమక్షంలో వైసీపీ తీర్ధం పుచ్చుకున్నారు. దీంతో వైసీపీ బలం 61కి చేరుకుంది.ఇక టీడీపీ మీదనే వైసీపీ చూపు ఉందని అంటున్నారు. ఇప్పటికే పారిశ్రామిక ప్రాంతంలోని కొందరు కార్పోరేటర్లు వైసీపీ అధినాయకులకు టచ్ లోకి వచ్చారని అంటున్నారు. వారితో పాటు విశాఖ సిటీలో ఉన్న మరికొందరిని కలుపుకు వైసీపీ కండువా కప్పేయడానికి స్కెచ్ గీస్తున్నారు అంటున్నారు. అంటే 30 మంది టీడీపీ కార్పోరేటర్లలో కనీసంగా 15 మంది దాకా ఫ్యాన్ నీడకు చేరిపోయేలా అధికార పార్టీ భారీ ప్లాన్ రెడీ చేసి పెట్టిందని అంటున్నారు. విశాఖకు రాజధాని షిఫ్ట్ అయ్యేలోగా ఈ ఆపరేషన్ పూర్తి అవుతుంది అంటున్నారు. మొత్తానికి విశాఖ రాజధాని అయ్యేవేళకు తమ్ముళ్ల గొంతు ఎక్కడా వినిపించకూడదన్న పట్టుదల అయితే వైసీపీలో కనిపిస్తోంది. మరి ఇది ఎంతమేరకు వర్కౌట్ అవుతుందో చూడాల్సిందే.

# బెంగపెడుతున్న కుక్కల సమస్య



చిత్తూరు, జూన్ 12, (న్యూస్ పల్స్)పలమనేరులో కుక్కల బెడద పెద్ద సమస్యగా మారింది. గత ప్రభుత్వం వీధికుక్కల సమస్యను పెద్దగా పట్టించుకోలేదు. దీంతో కుక్కల సంతతి విపరీతంగా పెరిగింది. వీటిని చంపేందుకు నిబంధనలు ఒప్పుకోనందున ఖచ్చితంగా స్టెరిలైజేషన్ ఆపరేషన్లు చేయాల్సి ఉంది. అయితే పంచాయతీలకు, మున్సిపాలిటీకి ఈ నిధులు అందక సమస్య పూర్తి స్థాయిలో పరిష్కారానికి నోచుకోవడం లేదు. పలమనేరు మున్సిపాలిటీలో మాత్రం గతంలో కొన్ని కుక్కలను పట్టి వాటిని మదనపల్లికి తీసుకుని వెళ్లి స్టెరిలైజేషన్ చేయించి వదిలిపెట్టారు. మిగిలిన కుక్కలను పట్టించుకోలేదు. దీంతో సమస్య మళ్లీ మొదటికొచ్చింది.పల్లె, పట్టణం అనే తేడా లేకుండా వీధుల్లో కుక్కల బెడద ఎక్కువయ్యింది. రాత్రిపూట వీధుల్లోకి రావాలంటేనే జనం భయపడిపోతున్నారు. కుక్కలు గుంపులు గుంపులుగా జనంపైకి వచ్చి పడుతున్నాయి. పలమనేరు పట్టణంలో గత రెండు సంవత్సరాల్లో కుక్కకాటుకు గురైన కేసులు 500 దాకా ఉన్నాయంటే వీటి బెడద ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. రాత్రిపూట గస్తీ తిరిగే పోలీసులను సైతం ఈ కుక్కలు వదలడం లేదు. కుక్కల దెబ్బకి రాత్రి సమయంలో ఏవైన పనులు ఉంటే వాయిదా వేసుకోవాల్సి వస్తుందని ప్రజలు వాపోతున్నారు.రాత్రిపూట బైక్‌లపై ప్రయాణిస్తున్న వారిని రోడ్లపై కాచుకున్న కుక్కలు తరముకుంటూ వెళ్లి కాటేస్తున్నాయి. కుక్కలను చూసి వేగం పెంచడంతో బైక్ అదుపుతప్పి గాయపడిన సంఘటనలు ఇటీవల ఎక్కువగా జరుగుతున్నాయి. ముఖ్యంగా కుప్పం రోడ్డులో నక్కపల్లి, కొలమాసనపల్లి, కూర్మాయి, మదనపల్లి రోడ్డులో కల్లుపల్లి, మబ్బువాళ్లపేట, గుడియాత్తం రోడ్డులో డిగ్రీ కళాశాల, టి.వడ్డూరు, కాలువపల్లితో పాటు పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉందిఒక్కో కుక్కకు కు.ని శస్త్రచికిత్స చేయాలంటే రూ.500 దాకా ఖర్చు అవుతుంది. నియోజకవర్గం వ్యాప్తంగా మొత్తం 20వేల కుక్కలకు రూ.కోటి అవసరముంది. కానీ పంచాయతీలకు కుక్కల స్టెరిలైజేషన్‌కోసం గత మూడు సంవత్సరాలుగా ఒక్క పైసా కూడా విడుదల కాలేదు. పలమనేరు మున్సిపాలిటీలో మాత్రం గత సంవత్సరం 'మిషన్ రాబిస్' అనే పథకంలో భాగంగా 600 కుక్కలను మదనపల్లిలోని ఓ స్వచ్ఛంద సంస్థ సహకారంతో స్టెరిలైజేషన్ ఆపరేషన్లు నిర్వహించి తిరిగి పట్టణంలో వదిలిపెట్టారు. ఈ ప్రక్రియ కొన్ని రోజులు కొనసాగి ఆ తర్వాత నిలిచిపోయింది. ప్రభుత్వం నుంచి సదరు ఏజెన్సీకి నిధులు విడుదల కాకపోవడంతో ఈ కార్యక్రమం ఆలస్యమవుతోందని మున్సిపల్ అధికారులు చెబుతున్నారు.నియోజకవర్గంలో గత ఏడాది కాలంలో 152 పశువులు కుక్క కాటుకు గురి కాగా ఇందులో 20 దాకా మృతి చెందాయి. వీటిని సంబందిత మండలాల్లోని వెటర్నరీ ఆస్పత్రులకు తోలుకెలితే అక్కడ వైల్స్ అందుబాటులో లేవు. దీంతో ప్రైవేటుగానే వీటిని రైతులు కొనుగోలు చేయాల్సి వచ్చేది. మొత్తం మీద ప్రభుత్వం నుంచి అటు పంచాయతీలకు, ఇటు మున్సిపాలిటీలకు పూర్తి స్థాయిలో నిధులు మంజూరైనప్పుడే కుక్కల సమస్య అదుపులోకి వచ్చే అవకాశం ఉంది.

## 11 సార్లు ఢిల్లీ వెళ్లినా...

# మిత్రుడు..కాదు శత్రువు కాదు

గుంటూరు, జూన్ 12, (న్యూస్ పల్స్)సంపూర్ణ అధికారం అనుభవించడం ప్రజాస్వామ్య దేశంలో ఎవరికైనా అసాధ్యమే. ఇక్కడ ఒకరిని మించి మరొకరు ఉంటారు. ఏపీకి సీఎం అయినా ఢిల్లీ రాజకీయాలను ఒడిసిపట్టకపోతే చిక్కులూ చికాకులూ ఎదురవుతూనే ఉంటాయి. ఎన్టీయార్ నాడు ఇందిరాగాంధీని ఓడించాను అనుకున్నారు.ఉమ్మడి ఏపీలో సీఎం అయ్యారు, ఆ మీదటనే అసలైన కష్టాలు ఆయనకు మొదలయ్యాయి. ఏ పని కావాలన్నా ఢిల్లీ పెట్టే అడ్డంకులు, ఆటంకాలతో విసిగిన ఎన్టీయార్ భారతదేశం పార్టీ అనేశారు. ఆయన ఆ పార్టీ పెట్టలేదు కానీ నేషనల్ ఫ్రంట్ రూపేణా అందరికీ ఒక చోటకు చేర్చి దేశంలో కాంగ్రేసేతర కూటమి అధికారంలోకి రావడానికి కారణం అయ్యారు.చంద్రబాబు తీరు చూస్తే ఆయన ఢిల్లీ రాజకీయాలను బాగా ఔపోసన పట్టేశారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో దేవేగౌడ, గుజ్రాల్ లని ప్రధానులను చేశారు. బీజేపీ వాజ్ పేయికి మద్దతు ఇచ్చి ఏపీలో తన పాలన చల్లగా సాగేలా చూసుకున్నారు. ఇక 2014 నుంచి 2018 దాకా మోడీ సర్కార్ తో కూడా సావాసం చేసి బాగానే నెట్టుకువచ్చారు. జగన్ రెండేళ్ల జమానాలో మాత్రం ఢిల్లీ పాలకులను అసలు కదిలించలేకపోతున్నారు. ఆయన తన ఎంపీలతో మోడీకి పూర్తి మద్దతు ఇస్తున్నా వారు జగన్ ని లైట్ గానే తీసుకుంటున్నారు. దాంతో జగన్ కి ఢిల్లీ సహకారం ఏ రకంగానూ దక్కడంలేదు అన్న మాట ఉంది.ఇక ఎన్టీయార్ మీద ఏ రకమైన కేసులు లేవు. చంద్రబాబు వ్యవస్థలను మ్యానేజ్ చేయడంతో దిట్ట. కాబట్టి వారిద్దరూ నయానో భయానో ఢిల్లీ పాలకులను దారికి తెచ్చుకున్నారు. జగన్ పరిస్థితి అలా కాదు, ఆయన ఎంపీగా ఉండగానే ఢిల్లీ మీద పోరాటం చేసి సీబీఐ కేసులు తెచ్చుకున్నారు. అవి కాళ్ళకు పాశాలుగా మారి ఆయన్ని ముందుకు కదలనీయడంలేదు. దాంతో జగన్ గట్టిగా మాట్లాడలేరు, అలాగని మెత్తగానూ ఉండలేకపోతున్నారు. ఒక విధంగా జగన్ కి ఉన్న 28 మంది ఎంపీల మద్దతును ఆయాచితవరంగానే మోడీ సర్కార్ భావిస్తోంది తప్ప ప్రత్యుపకారం చేసేందుకు రాజకీయ బేరాలకు ఎక్కడా తావు ఇవ్వడంలేదు.చంద్రబాబు తన అయిదేళ్ల ఏలుబడిలో 29 సార్లు ఢిల్లీ వెళ్ళాలని చెప్పుకున్నారు. జగన్ రెండేళ్ళ వ్యవధిలోనే 11 సార్లు ఢిల్లీ గడప తొక్కారు. మరో మూడేళ్ళలో జగన్ బాబు రికార్డుని కూడా బద్దలు కొట్టేలా ఉన్నారు. ఇక చంద్రబాబు ప్రత్యేక హోదాకు బదులు ప్యాకేజి అన్న దాకానైనా కథను తెచ్చారు. జగన్ అది కూడా చేయడంలేదు అన్న మాట ఉంది. మరో వైపు జగన్ ని మిత్రుడిగానూ, శత్రువుగానూ కూడా బీజేపీ పెద్దలు చూడకపోవడమే రాజకీయ విషాదంగా భావించాలేమో. ఆయన ఎన్నిసార్లు ఢిల్లీకి వెళ్ళి విన్నపాలు ఇచ్చినా కూడా వాటి మీద కనీస స్పందన ఉండడంలేదు. అంతెందుకు తనను ధిక్కరించి ఏడాదిగా చెవిలో జోరీగ మాదిరిగా సౌండ్ చేస్తున్న రెబెల్ ఎంపీ రఘురామరాజు మీద అనర్హత వేటు వేయమని జగన్ ఎంత కోరుతున్నా బీజేపీ పెద్దలు అసలు ఖాతరు చేయడంలేదంటే ఎంత లైట్ గా తీసుకుంటున్నారో అర్ధమవుతోంది అన్న విశ్లేషణలు ఉన్నాయి. ఏది ఏమైనా జగన్ ప్రస్తుతం ఉన్న స్థితి బీజేపీ హై కమాండ్ కి పూర్తిగా తెలుసు కాబట్టే ఇలా చేస్తోంది అన్నదే చర్చగా ఉంది.

## 10 ఏళ్ల పాటు నిరీక్షణే కలిసొచ్చింది

విజయవాడ, జూన్ 12, (న్యూస్ పల్స్)తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు గతంలోనూ పదేళ్ల పాటు ప్రతిపక్షంలో ఉన్నారు. అయితే అప్పుడు లేని ఫ్రస్టేషన్ చంద్రబాబు లో ఇప్పుడు స్పష్టంగా కన్పిస్తుంది. చంద్రబాబు అధికారాన్ని కోల్పోవడం కొత్తేమీ కాదు. 2004 నుంచి 2014 వరకూ దాదాపు పదేళ్ల పాటు ఆయన ప్రతిపక్షనేతగానే వ్యవహరించారు. అప్పుడు ఎప్పుడూ సంయమనం కోల్పోలేదు. అప్పట్లో అధికార పక్షం మీద విమర్శలు చేసినా ఆయన తన అనుభవాన్ని ఉపయోగిస్తూ పార్టీని బలోపేతం చేసేందుకు ప్రయత్నించారు.2004 లో అధికారం కోల్పోయిన తర్వాత చంద్రబాబు అప్పటి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనపై తీవ్ర స్థాయిలో విమర్శలే చేశారు. జలయజ్ఞాన్ని ధన యజ్ఞంగా అభివర్ణిస్తూ ప్రజల్లోకి వెళ్లారు. అయితే అప్పుడు కూడా వైఎస్ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారు. ఫీజు రీఎంబర్స్ మెంట్, ఆరోగ్యశ్రీ వంటి పథకాలతో వైఎస్ జనంలోకి బాగా వెళ్లారని తెలిసినా చంద్రబాబు ఎప్పుడు ఫ్రస్టేషన్ కు గురికాలేదు. రెండోసారి వైఎస్ అధికారంలోకి వచ్చినా కూడా ఓటమిని చంద్రబాబు హుందాగా స్వీకరించారు.కానీ చంద్రబాబు ఇప్పుడు ఓటమిని అంగీకరంచడం లేదు. జగన్ చేతిలో ఓటమిని చంద్రబాబు జీర్ణించుకోలేకపోతున్నారు. ఆయన ప్రజలనే తప్పు పడుతున్నారు. దీనికి కేవలం ఓటమి ఒక్కటే కారణం కాదు. చంద్రబాబుకు ఓటమి కొత్తేమీ కాదు. కాకుంటే వైఎస్ హయాంలోనూ, ఆయన మరణం తర్వాత కాంగ్రెస్ పాలనలో గాని చంద్రబాబు ఎటువంటి ఇబ్బందులు పడలేదు. తానే ప్రత్యామ్నాయం అన్న నమ్మకం చంద్రబాబు లో ఉండేది. దీంతో పాటు ఆర్థికంగా కూడా ఎటువంటి ఇబ్బందులు పడలేదు.ఇప్పుడు జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీ ఆర్థిక మూలాలను దెబ్బతీస్తున్నారు. చంద్రబాబు తట్టుకోలేకపోతుంది అదే. నేరుగా తనతో పాటు టీడీపీ అగ్రనేతల ఆర్థిక మూలాలను ఇప్పటికే జగన్ దెబ్బతీశారు. ఇది చంద్రబాబు ఫ్రస్టేషన్ కు కారణమంటున్నారు.

## పెరిగిన ఎరువులతో... రైతులకు మరింత భారం


గుంటూరు, జూన్ 12, (న్యూస్ పల్స్)గుంటూరు జిల్లాలో ప్రస్తుతం 86 వేల టన్నుల ఎరువుల నిల్వలున్నాయి. ఈ ఏడాది ఎరువులకు ఏ మాత్రం కొరత ఉండదని అధికార యంత్రాంగం చెబుతుంది. మూడేళ్లుగా నాగార్జునసాగర్ కుడికాల్వ పరిధిలో పూర్తిస్థాయిలో సాగునీరు లేకపోవడంతో ఎరువుల వినియోగం తగ్గింది. గత ఏడాది 20-20 రకం ఎరువులు రూ.897 కాగా ప్రస్తుతం రూ.926 చేరింది. 14-35 రకం ఎరువు గరిష్ఠ ధర రూ.1235 కాగా,ఈ ఏడాది రూ.1275 చేరింది. 28-28 ధర పెరిగింది. డీఏపీ గత ఏడాది రూ.1159 కాగా ప్రస్తుతం రూ.1250 చేరింది. యూరియా గతంలో 50 కిలోల బస్తా ఉండేది. ప్రస్తుతం 45 కిలోలు చేసి ధర తగ్గించినట్లు చెబుతున్నారు. ఇంకా ఎరువుల ధరలు పెరగవచ్చని వ్యాపారులు కూడా చెబుతున్నారు.సాగర్ జలాశయం నుంచి పూర్తిస్థాయిలో సాగునీరు సరఫరా జరిగితే జిల్లాలో భారీ స్థాయిలో వరి సాగయ్యేది. సాగుకు నీరు అందుబాటులో లేకపోవడంతో ఎరువుల వినియోగం తగ్గింది. కేవలం పత్తి, మిర్చి రైతులు మాత్రమే వారి అవసరాల మేరకు వినియోగించుకున్నారు. మిగతా పంటలకు ఎరువులు అంతగా అవసరం లేకుండా పోయింది. కాకుంటే వాగుల కింద, చెరువుల కింద వరి సాగు చేసిన వారు ఎరువులు వినియోగించారు. బెట్ట మీద పంట కావడంతో దిగుబడులు కూడా బాగానే వచ్చాయి. ధర విషయం ఇక చెప్పాల్సిన పని లేదు. ఈ ఏడాది మిర్చి సాగు పెరుగుతుందని ఉద్యానశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. పత్తికి గులాబిరంగు పురుగు ఆశిస్తుండటంతో రైతాంగం తీవ్రంగా ఇబ్బంది పడుతున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ కారణంగానే మిర్చి సాగు పెరగవచ్చని భావిస్తున్నారు. మిర్చి విస్తీర్ణం పెరిగితే ఎరువుల వినియోగం పెరగనుంది. కాబట్టి ధరలు ఇంకా పెరగవచ్చని అంచనా వేస్తున్నారు.జిల్లాలో ప్రస్తుతం 86 వేల టన్నుల ఎరువులు ఉన్నాయి. ఇంకా ఎరువుల నిల్వలు తెప్పిందామంటే ప్రస్తుతం గోదాములు ఖాళీ లేవు. వ్యవసాయ అధికారుల వద్ద ఎరువులకు సంబంధించిన నెలవారీ ప్రణాళికలు అయితే ఉన్నాయి. వాటి ప్రకారం ఎరువులు తెప్పించాలంటే జిల్లాలో ఉన్న గోదాముల్లో మొక్కజొన్న, కందులు, శనగలు ఇలాంటి నిల్వలు అన్ని ఉన్నాయని తెలిసింది. మార్క్‌ఫెడ్ అధికారులు గోదాములు ఖాళీ లేవని వ్యవసాయాధికారులకు చెబుతున్నారు. ఖరీఫ్‌కు ఇబ్బంది లేకుండా ఎరువులు అందిస్తామన్నారు. ధరల విషయమై చర్యలు తీసుకుంటామన్నారు.

## తిరుపతిలో గుట్కా స్వాధీనం

తిరుపతి తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుట్కా ప్యాకెట్లు అక్రమం విక్రయాల గుట్టు రట్టు చేశారు పోలీసులు. ఓ వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్దనుండి 9 లక్షల రూపాయల విలువచేసే గుట్కా ప్యాకెట్లు 78 అక్రమ మద్యం సీసాలు ,ఓ ఆటో , స్కూటర్,స్వాదీనం చేసుకున్నట్లు సిఐ శివప్రసాద్ రెడ్డితెలిపారు. . తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ముందుగా పోలీసులు స్వాధీనం చేసుకున్న, గుట్కా ప్యాకెట్లు, మద్యం సీసాలు, ఆటో, ద్విచక్ర వాహనాన్ని, ముద్దాయి తోపాటు మీడియాకు చూపించారు. అనంతరం సీఐ శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మాదకద్రవ్యాల అక్రమ విక్రయాల తనిఖీల్లో భాగంగా ఈస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్దకాపు లేఅవుట్ లో ఓ ఇంటిలో తనిఖీలు నిర్వహించి కేశువులు అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. అతని వద్దనుండి, 9 లక్షల రూపాయలు విలువ చేసే గుట్కా ప్యాకెట్లను,78 కర్ణాటక మద్యం సీసాలను,ఆటో,ఓ ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందని అన్నారు

# ప్రకాశంలో జూపూడి యాక్టివ్..?

ఒంగోలు, జూన్ 12, (న్యూస్ పల్స్)వైసీపీ నేత జూపూడి ప్రభాకర్ రావు మళ్లీ యాక్టివ్ అయినట్లే కనపడుతుంది. పార్టీ లో చేరిన నాటి నుంచి మౌనంగా ఉన్న జూపూడి ప్రభాకర్ రావు ఇప్పుడిప్పుడే ఆయన పార్టీ వాయిస్ ను వినిపిస్తున్నారు. త్వరలో అనేక పదవులు భర్తీ కానుండటంతో జూపూడి ప్రభాకర్ రావు తిరిగి యాక్టివ్ అయ్యారంటున్నారు. ఇందుకు ప్రధాన కారణం త్వరలోఎమ్మెల్సీ పదవులతో పాటు, వివిధ నామినేటెడ్ పోస్టులుకూడా జగన్ భర్తీ చేయనుండటమే.జూపూడి ప్రభాకర్ రావు 2014 ఎన్నికలకు వరకూ వైసీపీలోనే ఉన్నారు. కొండపి నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అయితే పార్టీ అధికారంలోకి రాకపోవడంతో ఆయన టీడీపీలో చేరారు. ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ పదవిని తెలుగుదేశం హయాంలో పొందారు. ఐదేళ్ల పాటు జగన్ ను జూపూడి ప్రభాకర్ రావు టార్గెట్ చేశారు. అయితే 2019 ఎన్నికల్లో వైసీపీ ఘన విజయం సాధించడంతో జూపూడి ప్రభాకర్ రావు తిరిగి వైసీపీ గూటిలోకి సులువుగానే చేరిపోయారు.పార్టీలో



చేరి దాదాపు పద్దెనిమిది నెలలు కావస్తున్నా జూపూడి ప్రభాకర్ రావు పెద్దగా యాక్టివ్ గా లేరు. ఆయన ఎక్కువగా హైదరాబాద్ కే పరిమితమయ్యారు. పార్టీ కూడా ఆయనను పట్టించుకోవడం లేదన్న టాక్ ఒక దశలో వినపడింది. తన సొంత నియోజకవర్గమైన కొండపికి కూడా జూపూడి ప్రభాకర్ రావు దూరంగానే ఉన్నారు. కొండపి ఇన్ చార్జి పదవిని ఇవ్వాలని ఆయన పార్టీ పెద్దల వద్ద డిమాండ్ పెట్టినట్లు తెలిసింది.కొండపి నియోజకవర్గంలో రెండు గ్రూపులు ఉండటంతో మధ్యే మార్గంగా తనకు ఇవ్వాలని కోరుతున్నారు. మాదాసు వెంకయ్య, అశోక్ బాబుల మధ్య వైరం రోజురోజుకూ పెరుగుతుండటంతో జూపూడి ప్రభాకర్ రావు తనను ఇన్ ఛార్జిని చేయాలని మంత్రి బాలినేనిని కోరినట్లు తెలిసింది. దీంతో పాటు జగన్ ఏదో ఒక పదవి ఇస్తారన్న ఆశతో జూపూడి ప్రభాకర్ రావు ఉన్నారు. అందుకే ఇటీవల ఆయన యాక్టివ్ అయ్యారంటున్నారు. చంద్రబాబు ను విమర్శిస్తూ ఆయన మీడియా సమావేశం పెట్టడం వెనక కూడా వైసీపీలోని కొందరి పెద్దల ప్రోత్సాహం ఉందంటున్నారు. మరి జూపూడి ప్రభాకర్ రావు అనుకున్నది సాధిస్తారా? లేదా? అన్నది చూడాల్సి ఉంది.

# పల్నాడులో నీటి సమస్యలకు చెక్

గుంటూరు, జూన్ 12, (న్యూస్ పల్స్)పల్నాడు ప్రాంతంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది. ఇందులో భాగంగానే వెనుకబడిన పల్నాడు ప్రాంతంలో తాగునీటి సమస్యను తీర్చేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. పాదయాత్ర సమయంలో గురజాల శాసనసభ్యుడు కాసు మహేష్‌రెడ్డితోపాటు, పలువురు ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రి దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లారు. తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని, ఆయన హామీ ఇచ్చారు. ఈ మేరకు జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో తాగునీటి సమ స్య పరిష్కారం కోసం రూ. 2,655 కోట్లతో ప్రభు త్వం ఇప్పటికే పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. పనులకు టెండర్లను పిలిచేందుకు సన్నాహాలు చేస్తోంది. కొత్తగా తయారు చేసిన ప్రతిపాదనల్లో గ్రామీణ ప్రాంతాల్లో మనిషికి వంద లీటర్ల చొప్పున, పట్టణ ప్రాంతాల్లో 125 లీటర్ల చొప్పున తాగునీరు ఇచ్చే విధంగా అధికారులు అంచనా రూపొందించారు. ప్రభు త్వం ప్రాధాన్యతా క్రమంలో ఈ వాటర్ గ్రిడ్ పనులకు ఆమోదం తెలిపింది. బుగ్గవాగు రిజర్వాయర్ నుంచి గురజాల నియోజకవర్గంతోపాటు, పెదకూరపాడులోని కొంత భాగానికి తాగునీటిని సరఫరా చేయనున్నారు. దీనికి సంబంధించి రూ. 365 కోట్లతో ప్రభుత్వం పరిపాలనా అనుమతులు ఇచ్చింది. దీని పరిధిలో 78 ఆవాస ప్రాంతాలకు తాగునీరు ఇవ్వనున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో



2,46,378 మందికి, పట్టణ ప్రాంతాల్లో 74,365 మందికి..మొత్తం 3,20,743 మందికి తాగునీరు ఇవ్వనున్నారు. ఇందుకోసం 0.4910 టీఎంసీల నీరు అవసరం కానుంది. నాగార్జున సాగర్ రిజర్వాయర్ నుంచి మాచర్ల, వినుకొండ, నరసరావుపేట, చిలకలూరిపేట, సత్తెనపల్లి, పెదకూరపాడు, తాడికొండ, ప్రత్తిపాడు, అద్దంకి, పర్చూరు నియోజకవర్గాల్లో కొంత భాగానికి తాగునీరు అందివ్వనున్నారు. దీని ద్వారా మొత్తం 35 మండలాల్లోని 904 ఆవాస ప్రాంతాలకు తాగునీరు అందనుంది. దీని కోసం రూ. 2,300 కోట్లతో ప్రభుత్వం పరిపాలన అనుమతులు ఇచ్చింది. గ్రామీణ ప్రాంతాల్లో 19,41,030 మందికి, పట్టణ ప్రాంతాల్లో 2,84,777 మందికి.. మొత్తం 22,25,807 మందికి తాగునీరు అందనుంది. దీని కోసం 3.2947 టీఎంసీల నీరు అవసరమవుతోందని అధికారులు అంచనా వేశారు. మొత్తం బుగ్గవాగు, నాగార్జున సాగర్ రిజర్వాయర్ల పరిధిలో 12 నియోజకవర్గాల్లోని 40 మండలాల్లో 982 ఆవాస ప్రాంతాల్లో తాగునీరు అందనుంది. దీని కోసం మొత్తం రూ. 2,665 కోట్ల పనులకు ప్రభుత్వంఅనుమతి ఇచ్చింది. దీని ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో 21,87,408 మందికి, పట్టణ ప్రాంతాల్లో 3,59,142 మందికి.. మొత్తం 25,46,550 మందికి పుష్కలంగా నీరు అందించనున్నారు. దీని కోసం మొత్తం 3.7857 టీఎంసీల నీరు అవసరం కానున్నట్లు అధికారులు తెలిపారు. బుగ్గవాగు, నాగార్జున సాగర్ రిజర్వాయర్లలో కలి పి 8.95 కిలో మీటర్ల మేర పంపింగ్ చేయ నున్నారు. దీని పరిధిలో 45ఎంఎల్‌డీ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఒకటి, మూడు 100 ఎంఎల్‌డీ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు ఉంటాయి. సంప్‌వెల్స్ మొత్తం 62 ఉండనున్నాయి. ఓహెచ్‌డీఆర్‌ఎస్‌లు 38, అడిషనల్ ఓహెచ్‌ఎస్‌ఆర్‌ఎస్‌లు 422 ఉండనున్నాయి. మొత్తం కెపాసిటీ ఆఫ్ పంప్‌సెట్స్ (హెచ్‌పీఎస్) 9,820 అవసరమవుతాయని అధికారులు అంచనా వేశారు. ఈప్రాజెక్టు పూర్తయితే పల్నాడు ప్రజలకు తాగునీటి సమస్య పూర్తిగా పరిష్కారం కానుంది.

# భార్యపై కానిస్టేబుల్ దాడి..

కంచికచర్ల కృష్ణాజిల్లా కంచికచర్ల కీసర గ్రామానికి చెందిన సునీల్ అనే కానిస్టేబుల్ తన భార్య నవ్య పై దాడి చేసాడు. సునీల్ వత్సవాయి పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్నాడు. ఘటనలో తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితిలో ఉన్న నవ్య ను బంధువుల సహాయంతో నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సునీల్ తల్లి అధికార పార్టీకి చెందిన గ్రామ సర్పంచ్ కావడంతో ఆ అండ చూసుకొని నాపై దాడి చేశారని మా అత్తయ్య గ్రామ సర్పంచ్ కావడంతో సునీల్ కు ఏమైనా నేను చూసుకుంటా అని ఒక మహిళని కొట్టలేక పోతున్నావా అని సునీల్ ను రెచ్చగొట్టి నాపై దాడి చేసి హత్యా ప్రయత్నం చేశారని నవ్య ఆరోపించింది. సునీల్ కు జగ్గయ్యపేట కు చెందిన మహిళతో అక్రమ సంబంధం ఉందని వారికి అడ్డుగా ఉన్నానని నాపై హత్యాప్రయత్నం చేశారని ఆవేదన వ్యక్తం చేసింది. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నవ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు సమాచారం. ప్రజలకు రక్షణ ఉండవలసిన పోలీసే భార్యపై తీవ్రంగా దాడి చేయడం మహిళా సంఘాలు తీవ్రంగా ఖండిస్తూ అతని పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

# ఇద్దరు మైనర్ల ఆత్మహత్యాయత్నం

కర్నూలు కర్నూలు జిల్లా అవుకు మండలం రామాపురం లో ఇద్దరు మైనర్ల ఆత్మహత్యాయత్నం కలకలం రేపింది. మైనర్ బాల బాలికలు క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసారు. ఎనిమిదవ తరగతి చదువుతున్న మైనర్ బాలిక (13) మృతి చెందగా బాలుడు (15)పరిస్థితి విషమం గా వుంది. బాలుడు ఇంట్లోనే ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఘటనకు ప్రేమ వ్యవహారమే కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు.


# కొనసాగుతున్న అల్పపీడనం

విశాఖపట్నం వాయువ్య బంగాళాఖాతం లో అల్పపీడనం కొనసాగుతోందని విశాఖపట్నం వాతావరణం కేంద్రం వెల్లడించింది. ఈ అల్పపీడనం మరింత బలపడి, ఒడిశా మీదుగా పశ్చిమ వాయువ్య దిశలో కదిలే అవకాశం వుందని పేర్కొంది. వేగంగా కదులుతున్న నైరుతి ఋతుపవనాలు ఉత్తర అరేబియా సముద్రంలోని కొన్ని ప్రాంతాలు, దక్షిణ గుజరాత్, దక్షిణ మధ్యప్రదేశ్ , ఛత్తీస్గఢ్ మరియు ఉత్తర బంగాళాఖాతంలోని ప్రాంతాలకు విస్తరించింది. ఉత్తర కోస్తాంధ్ర లో రాగల 48 గంటల్లో ఉరుములు మెరుపులతో పాటు తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు, జల్లులు చాలా చోట్ల మరియు భారీ వర్షాలు అక్కడక్కడా కురిసే అవకాశం ఉంది మరియు భారీ నుంచి అతి భారీ వర్షాలు శ్రీకాకుళం, విజయనగరం మరియు విశాఖపట్నం జిల్లాలో అక్కడక్కడా కురిసే అవకాశం వుంది. దక్షిణ కోస్తాఆంధ్రా ప్రాంతంలో తేలికపాటి వర్షాలు,ఓ మోస్తరు వర్షాలు కొన్ని చోట్ల కురిసే అవకాశం వుంది. రాయలసీమలో తేలికపాటి వర్షాలు, ఒకటి రెండుంచోట్ల మోస్తరు వర్షాలు, ఉత్తర కోస్తాంధ్ర తీరం వెంబడి 40-50 కి.మీ వేగంతో భారీ ఈదురుగాలులు వీచే అవకాశం వుందని తెలిపింది. మత్స్య కారులు చేపల వేటకు వెళ్ళొద్దని ఆదేశాలు, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు విశాఖ వాతావరణం కేంద్రం హెచ్చరికలు జారీచేసింది..

# ఇరుక్కుంటున్న సీఐడీ సునీల్

గుంటూరు, జూన్ 12, (న్యూస్ పల్స్)ఎవరైనా ఏదైనా వస్తువులు దాచి పెట్టాలని అనుకున్నారంటే? అది ఖచ్చితంగా అనుమానాస్పదం అయిందే అయి ఉంటుందనేది పోలీసులకు నేర్పే ప్రాథమిక పాఠాల్లో ఒకటి. ఇది ఐపీఎస్‌లకు తెలీదని అనుకోవడానికి లేదు. తెలుసు.. మరి ఐపీఎస్‌లకే అలాంటి పరిస్థితి వస్తే ఎలా స్పందిస్తారు..?. సాధారణమైన వ్యక్తుల్లానే ప్రవర్తిస్తారని.. ఏపీ సీఐడీ అదనపు డీజీ సునీల్ కుమార్ నిరూపించారు. ఆయన హిందూమతానికి వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యల వీడియోలను? తన క్రిస్టియానిటీ గురించి చెప్పిన వీడియోలను? సోషల్ మీడియా నుంచి హఠాత్తుగా డిలీట్ చేశారు. దీంతో ఆయన తప్పు చేశారన్న ప్రచారం నిజమైందని.. సోషల్ మీడియాలో చర్చ ప్రారంభమైంది. ఏపీ సీఐడీ ఏడీజీ సునీల్ కుమార్ మతం మారి రిజర్వేషన్లు పొందుతున్నారని.. హిందూ మతం గురించి వ్యతిరేక వ్యాఖ్యలు చేశారని.. లీగల్ రైట్స్ అడ్వైజరీ కన్వీనర్ వినయ్ జోషి కేంద్ర హోంశాఖకు ఫిర్యాదు చేశారు. ఇలా ఫిర్యాదు చేసినట్లుగా తెలియగానే.. అలా సీఐడీ చీఫ్ హోదాలో ఉన్న సునీల్ కుమార్.. వీడియోలను సోషల్ మీడియా నుంచి తొలగించేలా చేసుకున్నారు. దీనిపై లీగల్ రైట్స్ అడ్వైజరీ స్పందించింది. ఈ వీడియోలను తొలగించడం అంటే.. తప్పు చేసినట్లుగా అంగీకరించడమేనని.. తాము డౌన్ చేసిన వీడియోల కాపీలను హోంమంత్రిత్వ శాఖకు సమర్పించామని తెలిపింది. పీవీ సునీల్ కుమార్ క్రిస్టియన్ మతాన్ని ఆచరిస్తారు. క్రిస్టియానిజాన్ని భారత్‌కు అందించిన బ్రిటిష్ వారిని వేనోళ్ల పొగుడుతూ క్రిస్తును ఎంతో స్తుతిస్తూ.. హిందూమతంపై నిందలు వేస్తూ.. ఆయన ప్రసంగాలు చేసిన నీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గానే ఉన్నాయి. ఆయన అలా డిలీట్ చేసిన విషయం తెలియగానే.. ఎలా పెద్ద ఎత్తున ఆ వీడియోలను ఇతరులు అప్ లోడ్ చేయడం ప్రారంభించారు. దీంతో సీఐడీ సునీల్ పరిస్థితి మరోరకంగా తయారైంది. సోషల్ మీడియాలో తాను పెట్టిన వీడియోలను డిలీట్ చేస్తే తప్పు చేసినట్లుగా ఒప్పుకున్నట్లు అవుతుంది కానీ ఆ వీడియోలను లేకుండా చేయడం సాధ్యం కాదని ఆయన గుర్తించలేకపోయారు. ఐపీఎస్.. పోలీసు శాఖలో సుదీర్ఘ అనుభవం ఉన్న వ్యక్తిగా కాకుండా సాధారణ వ్యక్తిగానే ఆలోచించారు

# సీమలో స్ట్రాంగ్ గా వైసీపీ



కర్నూలు, జూన్ 12, (న్యూస్ పల్స్)పాలకుల మీద జనాలకు మోజు ఉండాలి అంటే వారి అందమైన ముఖారవిందాన్ని చూస్తే జరిగేది కాదు. తీయతీయని హామీలను విన్నా కూడా కుదరదు. తాము ఎక్కడ ఉన్నా జనాలకు అవసరమైనవి చేసి పెడుతూ ఉంటే ఆ పాలకుడిని జనం గుండెలోనే ఉంచుకుంటారు. భారతీయ సగటు జనం గుండె చాలా విశాలం. ఇక వారు అల్ప సంతోషులు. ఏ కాస్తా ఉపకారం చేసినా ఆ నేతను జన నేతగా చేసేస్తారు. ఎప్పటికే ఆయనే తమ ఏలిక అని కూడా ఒట్టేసుకుంటారు. నాడు వైఎస్సార్ పాదయాత్ర చేసిన ఫలితంగా రైతులకు చాలా ఈతిబాధలు తీరాయి. అదే సమయంలో దేశంలోని చాలా పార్టీలకు కూడా రైతు గుర్తుకు వచ్చారన్నా అతిశయోక్తి కాదు. ఇక తండ్రి బాటలో నడచిన జగన్ కి రైతులు ఎపుడూ వెన్నంటే ఉన్నారు. జగన్ రెండేళ్ళ ఏలుబడిలో రైతులకు భరోసాతో పాటు చాలా కార్యక్రమాలే అమలు చేస్తున్నారు. అందులో ఉచిత బోరు పథకం ఒకటి. ఇది జగన్ ఇలాకా అయిన రాయలసీమలో సూపర్ హిట్ అయింది. బీడు భూముల్లో జల సిరులు కురిపిస్తూ జగన్ కి జేజేలు అనేలా చేస్తోంది ఈ పథకం. వైఎస్సార్ అధికారంలోకి వచ్చాక రైతులకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేశారు. అది దేశంలోనే అతి పెద్ద చర్చగా మారింది ఆనాడు. ఇపుడు జగన్ ఉచిత బోరు పథకం కూడా అంతే పేరు తెస్తోంది. సీమలో భూములకు నీరు కరవు. పైగా అన్నీ వర్షాధారమైనవే. అక్కడ రైతు చూపు ఎపుడూ ఆకాశం వైపే చూస్తూంటుంది. మరో వైపు చూస్తే భూగర్భ జలాలు తక్కువ. దాంతో బోర్లు వేసుకున్న నీరు వస్తుంది అన్న నమ్మకం అయితే లేదు. దీంతో నిరాశ నిండిన రైతులకు జగనన్న ఉచిత బోరు పథకం కల్పతరువుగా మారిందని అంటున్నారు. పది చోట్ల బోర్లు వేస్తే ఎనిమిది చోట్ల నీరు పడుతూ ఈ పథకం సక్సెస్ అవుతోంది అంటున్నారు. భూమిని నమ్మిన రైతులు నీరుని చూస్తే పిచ్చి. అలాంటి జలధారలను బోర్లు వేయడం ద్వారా జగన్ కురిపిస్తున్నారు. ఒక్కో బోరు వేయడానికి రెండు లక్షల దాకా ఖర్చు అవుతోంది. దానితో పాటుగా ఉచితంగా మోటారు పంపులను కూడా రైతులకు జగన్ సర్కార్ ఇస్తోంది. దీంతో ఫుల్ ఖుషీగా అక్కడ రైతాంగం ఉన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన తొలి ఏడాది సీమలో విస్తృతంగా వానలు కురిసి భూగర్భ జలాలు కూడా పెరిగాయి. ఇలా అన్నీ కలసి రావడంతో ఈ పథకం పట్ల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జగన్ ఎన్నో పథకాలు అమలు చేశారు. వాటిని అందుకున్న వారిలో ఏ కొంతమంది అయినా ఓటు వేయకపోవచ్చు. గుర్తుకూడా పెట్టుకోకపోవచ్చు. కానీ అన్నం పెట్టే రైతన్న తనకు ఉపకారం చేసిన వారిని ఎప్పటికీ మరచిపోడు. వీరే జగన్ కి అతి పెద్ద బలం. మరి సీమలో ఇప్పటికే తిరుగులేని వైసీపీకి జగన్ కి ఇది మరింత అండ. అందుకే జగన్ ఎప్పటికీ బోరు కొట్టరు అంటున్నారు సీమ జనం

# గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి

ఏలూరు పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరు లో గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి చెందినట్లు కొవ్వూరు రూరల్ ఎస్ఐ కె. రామకృష్ణ తెలిపారు. కాపవరం హైవేపై హోటల్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు గ్రామ కార్యదర్శి పోలీసులకు సమాచారం అందించారు. డీఎస్పీ బి. శ్రీనాథ్, రూరల్ సీఐ ఎం. సురేష్, ఎస్ఐ కె. రామకృష్ణ సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. రాత్రి సమయంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో మృతి చెంది ఉండవచ్చున్నారు. మృతుడి వివరాలు తెలియరాలేదన్నారు. మృతుడు గెడ్డం కల్గి, గ్రీన్ కలర్ షర్ట్, కాఫీ కలర్ లుంగీ ధరించి ఉన్నాడని, వయస్సు 40 ఏళ్లు ఉంటాయన్నారు. మృతదేహాన్ని కొవ్వూరు ప్రభుత్వాస్పత్రి మార్చురీకి తరలించారు. వివరాలు తెలిసినవారు పోలీస్టేషన్లో సంప్రదించాలన్నారు. గ్రామ కార్యదర్శి దూళిపాళ బాల సుబ్బలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ కె. రామకృష్ణ తెలిపారు

# కారుకు అద్దె చెల్లిస్తామని మోసాలకు పాల్పడే ముఠా అరెస్టు

### 29 కార్లను స్వాధీనం చేసుకున్న పార్వతీపురం పట్టణ పోలీసులు

విజయనగరం పార్వతీపురం పోలీసులు కారుకు అద్దె చెల్లిస్తామని మోసాలకు పాల్పడే ముఠాను అరెస్టు చేసారు. వారినుంచి 29 కార్లను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న కార్లు విలువ రూ. 2 కోట్లు ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఇద్దరు మోసగాళ్ళు అరెస్టు అయ్యారు. పరారీలో ఉన్న మరో నిందితుడి గురించి గాలింపు జరుపుతున్నారు. వివరాలు ఇలా వున్నాయి. శ్రీకాకుళం జిల్లా సీతంపేట మండలం తురాయివలస గ్రామానికి చెందిన పిన్నింటి రాజేష్ (26) అనే వ్యక్తి మే నెల 29 న పార్వతీపురం పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేస్తూ పార్వతీపురం పట్టణం వైకేఎం కాలనీకు చెందిన మర్రాపు చంద్రమౌళి (29) అనే వ్యక్తి తన షిఫ్ట్ విడిఐ కారు ఎపి 394జి 3846ను ప్రతీ నెలకు రూ. 29 వేలు అద్దె చెల్లించేందుకు లోలుగ శివ రామకృష్ణ (ఎ-2) అనే వ్యక్తి ద్వారా అగ్రిమెంటు కుదుర్చుకున్నట్లు తెలిపాడు. అద్దెను గత కొన్ని నెలలుగా చెల్లించకపోవడంతో తన కారును అప్పగించాలని కోరినప్పటికీ, చంద్రమౌళి ఇవ్వకపోవడంతో అనుమానం వచ్చి, ఆరా తీయడంతో తన కారును నారాయణపురంకు చెందిన ఒక వ్యక్తి వద్ద తనఖా పెట్టినట్లు పిర్యాదు చేసాడు. ఈ ఫిర్యాదుపై పార్వతీపురం పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. నిందితుడు మర్రాపు చంద్రమౌళి ని పార్వతీపురం వైకేఎం కాలనీలోని వారింటి వద్ద అదుపులోకి తీసుకొని, విచారణ చెయ్యగా, నిందితుడు వేరువేరు వ్యక్తుల నుండి 29 కార్లను అద్దెకు తీసుకొని, వాటిని తన అవసరాల కొరకు ఇతరుల వద్ద తనఖా పెట్టినట్లుగా అంగీకరించాడు. బత్తిలి, పాతపట్నం, శ్రీకాకుళం ప్రాంతాల్లో తన స్నేహితులు బొబ్బిలికి చెందిన సీమంతుల రవి, సీతంపేటకు చెందిన లోలుగ శివ రామకృష్ణ ల సహకారంతో కార్లను అద్దెకు తీసుకొని, వాటిని పార్వతీపురం, బొబ్బిలి, బలిజిపేట ప్రాంతాల్లోని ఇతరుల వద్ద రూ. 2 నుండి 2.5 లక్షలకు తనఖా పెట్టి, వారి నుండి డబ్బులు తీసుకొని తన అవసరాలను తీర్చుకొనే వారన్నారు. నిందితుడు చెప్పిన వివరాల ప్రకారం పార్వతీపురం పిఎస్ పరిధిలో 9 కార్లను, బొబ్బిలి పిఎస్ పరిధిలో 4 కార్లను, బలిజిపేట పిఎస్ పరిధిలో 10 కార్లను, విజయనగరం పట్టణంలో 6 కార్లను (మొత్తం 29 కార్లను) స్వాధీనం చేసుకున్నారు. పార్వతీపురం పట్టణ పోలీసులు స్వాధీనం చేసుకున్న 29 కార్లలో 3 కార్లు పార్వతీపురం పట్టణ పిఎస్ కు సంబందించినవి గాను, 10 కార్లను బత్తిలి పోలీసు స్టేషనుకు సంబంధించినవి గాను, 6 కార్లు సీతంపేట పోలీసు స్టేషనుకు సంబంధించినవి గాను, 1 కారు చీడికాడ పోలీసు స్టేషనుకు సంబంధించినది గాను, 2 కార్లు పిఎం పాలెంకు సంబంధించినవి గాను, 1 కారు ఎంవిపి కాలనీ పోలీసు స్టేషనుకు సంబంధించినవి గాను ఇప్పటి వరకు గుర్తించామన్నారు. ఇంకనూ మిగిలిన 6 కార్లు ఎవరికి చెందినవో తెలియలేదన్నారు. ఈ 29 కార్లును మధ్యవర్తుల సమక్షంలో స్వాధీనం చేసుకోవడం జరిగిందని, స్వాధీనం చేసుకున్న కార్లును గురించి సంబంధిత స్టేషను హౌస్ అధికారులకు తదుపరి చర్యలు తీసుకొనేందుకు సమాచారం అందించామని, స్వాధీనం చేసుకున్న 29 కార్ల విలువ రూ. 2 కోట్లు ఉంటుందని జిల్లా ఎస్పీ రాజకుమారి తెలిపారు., బొబ్బిలికి చెందిన సీమంతుల రవి (ఎ-2) ప్రస్తుతం పరారీలో ఉన్నారని ఎస్పీ తెలిపారు.

# సీఎం జగన్ భయపడుతున్నారు

విజయవాడ ముఖ్యమంత్రి జగన్ కి అమరావతి రైతుల ఫోబియా పట్టుకుందని అమరావతి మహిళా జేఏసీ నేత, ఏపీ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యురాలు సుంకర పద్మశ్రీ అన్నారు. అమరావతి పేరు విన్నా, రైతుల ఉద్యమం గురించి విన్నా ముఖ్యమంత్రి భయపడుతున్నారు. తాడేపల్లి ప్యాలెస్ లోకూర్చొని బటన్ నొక్కి ప్రజలకు సంక్షేమ పథకాలు అందించే బటన్ సీఎం అమరావతి రైతులను ఎందుకు పట్టించుకోవడం లేదు. కరోనా సమయంలో ఉపాధి లేక రైతులు, రైతు కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. అమరావతి రైతులకు వార్షిక కౌలు చెల్లించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. బటన్ సీఎం జగన్ అమరావతి రైతులకు కూడా బటన్ నొక్కి వారికి వార్షిక కౌలు చెల్లించాలి. రైతు కూలీలకు ఇస్తున్న జీవన భృతి పెంపు హామీ ఏమైంది ? అమరావతి రైతులు ఆంధ్రప్రదేశ్ ప్రజలు కాదా ? ఎందుకు వారిని వేరుగా చూస్తున్నారు. బటన్ సీఎం తక్షణమే రైతులకు వార్షిక కౌలు, రైతు కూలీలకు జీవన భృతి చెల్లించాలని అన్నారు.

# విలువైన 25 ఆక్సిజన్ కాంసెంట్రేటర్స్ వితరణ

కడప జూన్,12జిల్లాకు ప్రకాశం జిల్లా మిడ్ వెస్ట్ గ్రానైట్ మైనింగ్ కంపెనీ వారు రూ. 30 లక్షల విలువైన 25 ఆక్సిజన్ కాంసెంట్రేటర్స్ అందించడం ఎంతో అభినందనీయమని జిల్లా కలెక్టర్ సి హరికిరణ్, కడప ఎంపీ అవినాష్ రెడ్డి సంయుక్తంగా పేర్కొన్నారు. శనివారం కలెక్టర్ చాంబర్లో మిడ్ వెస్ట్ గ్రానైట్ మైనింగ్ కంపెనీవారు 25ఆక్సిజన్ కాంసెంట్రేటర్స్ ను జిల్లా కలెక్టర్ కు అందించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సి. హరి కిరణ్ మాట్లాడుతూ... కడప ఎంపీ అవినాష్ రెడ్డి చొరవతో ప్రకాశం జిల్లా మిడ్ వెస్ట్ మైనింగ్ కంపెనీ చైర్మన్ రాఘవరెడ్డి స్పందించి గత నెలలో జిల్లాకు 25 ఆక్సిజన్ కాంసెంట్రేటర్స్ వితరణ చేశారు. మరలా నేడు నిమిషానికి 10లీటర్ల సామర్ధ్యం కలిగిన మరొక 25 ఆక్సిజన్ కాంసెంట్రేటర్స్ అందించడం సంతోషకరమని వారి దాతృత్వం అభినందనీయమన్నారు. కడప ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ... జిల్లాలో కోవిడ్ చాలా తీవ్రమవుతున్న ఈ పరిస్థితులలో ఆక్సిజన్ ఎంతో అవసరం వుందని ఈ నేపథ్యంలో కొరతను అధిగమించడానికి జిల్లా కలెక్టర్ తనకు తెలుపడం జరిగిందన్నారు. ఈ మేరకు ప్రకాశం జిల్లా మిడ్ వెస్ట్ మైన్స్ కంపెనీ వారిని కోరగా.. ఆ మేరకు వారు జిల్లాకు గత నెల 25, నేడు మరొక 25 మొత్తం 50 ఆక్సిజన్ ఆక్సిజన్ కాంసెంట్రేటర్స్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మిడ్ వెస్ట్ గ్రానైడ్ మైనింగ్ కంపెనీ వారికి ప్రజల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. కోవిడ్ వ్యాప్తిని అరికట్టడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అనేక చర్యలు తీసుకుంటున్నారని ప్రజలు కూడా బాధ్యతాయుతంగా సహకరించాలని, ప్రభుత్వ నియమ నిబంధనలను తూచా తప్పక పాటించాలని అన్నారు. అత్యవసరమైతే తప్ప ఇంటి నుండి బయటకు వెళ్లరాదని, ఖచ్చితంగా మాస్కు ధరించి సామాజిక దూరం పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ కె.సురేష్ బాబు, మాజీ ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథ్ రెడ్డి, మిడ్ వెస్ట్ మైనింగ్ కంపెనీ ప్రతినిధి కె. దామోదర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ మండలి ఛైర్మన్ సంబటూరు ప్రసాదరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కడప కార్పొరేషన్ విద్యా వాలంటీర్లకు ఆర్థిక సహాయం "ఐటా"

కడప జూన్ 12 కడప నగరంలోని కరోన మహమ్మారి వల్ల పాఠశాలలు జరగకుండా విద్య వాలంటీర్లకు జీతాలు అందడం లేదు. ఇటువంటి కష్ట కాలంలో ఐటా ఆల్ ఇండియా ఐడియల్ టీచర్స్ అసోసియేషన్ కడప నగరపాలక శాఖ తరపున 22 విద్య వాలంటీర్లకు ఒక్కకరీ కి నగదు 2,000/? రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగినది. కొంతయినా ఖర్చులకు సహాయం అవుతుందని, ఆ ఉద్దేశంతో పంపిణీ జరిగినది. ఈ రోజు శనివారం ఈ సమావేశానికి విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ రజాక్ గారు మాట్లాడుతూ కడప కార్పొరేషన్ శాఖ సభ్యులు ఎంతో కృషి చేసి ప్రభుత్వ ఉపాధ్యాయుల సహాయంతో డబ్బులు పంపిణీ ఒక పుణ్య కార్యక్రమం మరియు ప్రత్యేకంగా విద్య వాలంటీర్ లకు సహాయం చేయడం మహాద్భాగ్యం అని తెలియజేశానారు. ఐటా రాష్ట్ర ఉపాధ్యక్షులు షాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ ఒక గొప్ప ఆలోచనతో, బాధ్యతతో ఇటువంటి కష్ట కాలంలో విద్యా వాలంటీర్లకు సహాయం చేయడం మన అందరి కర్తవ్యం అని తెలియజేశారు మరియు కడప జిల్లా అధ్యక్షులు నజీర్ భాష గారు మాట్లాడుతూ విద్య వాలంటీర్ కూడా ప్రభుత్వ ఉపాధ్యాయుల లో ఒక రకంగా మన, ఫ్యామిలీ మెంబరు, అంటూ వారి సుఖదుఃఖ సమయంలో సహాయం చేయడం మన ధర్మము మరియు చేతనైన సహాయం చేయడమే మనకు పుణ్య దాయకం అని తెలియజేశారు. ఐటా కడప కార్పొరేషన్ ఇన్చార్జి అబ్బాస్ అలీ మాట్లాడుతూ ఈ కరోన కర్ఫ్యూ సమయంలో వాలంటీర్లకు మన తోటి ఉపాధ్యాయులు ఎంతో మంది వారి పేర్లు చెప్పకుండా సహాయం చేయడానికి నడుబిగిస్తూ ముందుకు వచ్చారు.

# అర్చకులకు నిత్యా వసర సరుకులు పంపిణీ లో స్వామి సుకృతానంద

కడప జూన్ 12 కడప రామకృష్ణ మఠం లో మానవసేవే మాధవసేవ అని రామకృష్ణ మఠం సెక్రెటరీ సుకృ తానంద అర్చకులకు నిత్యావసర సరుకుల పంపిణీ లో పేర్కొన్నారు ఈరోజు స్థానిక చెన్నూరు బస్టాండ్ లోని రామకృష్ణ మఠం లో కోవిడ్ వ్యాధి లాక్ డౌన్ వల్ల ఇబ్బందులు పడుతున్న ఆలయ అర్చకుల ను గుర్తించి వారికి నిత్యావసర సరుకులు అయిన బియ్యం బేడలు వంటనూనె తదితర వస్తువులను దాదాపు 22 మందికి పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఇబ్బందులు పడుతున్న వారిని గుర్తించి వారికి తమవంతు చేయూత ఆనందించడమే స్వామి వివేకానంద లక్ష్యం అని తెలిపారు ఆయన ఆశయాలమేరకు రామకృష్ణ మఠం స్థాపించడం జరిగిందన్నారు . కోవడ్ లో ఇబ్బందులు పడుతున్న వారికి స్వచ్ఛంద సంస్థలు , సంఘ సేవకులు , దాతలు ముందుకు వచ్చి సేవలు అందించాల్సిన అవసరం అని తెలిపారు . అదే విధంగా ప్రైవేట్ పాఠశాలలో జీతాలు అందక ఇబ్బందులు పడుతున్న మరికొంతమందికి నిత్యావసర సరుకులు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వామి సన్నివాసనంద, శ్రీనివాసానంద స్వామి సత్యానంద వాలంటీర్లు శంకర్ నారాయణ, సుబ్రహ్మణ్యం రావు , రామచంద్ర రావు, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సుందర నగరంగా కడపను అభివృద్ధి చేస్తాం..

కడప,జూన్ 12 కడప నగరాభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ బి.అంజాద్ బాష పిలుపునిచ్చారు. శనివారం స్థానిక 20 వ డివిజన్ పరిధిలోని రాజీవ్ మార్గ్ నాలుగు రోడ్ల కూడళ్ల వద్ద రూ. 3.80 కోట్లతో నూతన రోడ్ల విస్తరణ పనులకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్ బి అంజాద్ బాష,నగర మేయర్ కె.సురేష్ బాబులతో కలసి శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి ఎస్ బి. అంజద్ బాష మాట్లాడుతూ కడప నగరాభివృద్ధిలో భాగంగా ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న రాజీవ్ మార్గ్ (ట్యాంక్ బండ్) రోడ్ల విస్తరణ, సుందరీకరణ పనులకు నేడు భూమి పూజ చేయడం సంతోషించదగ్గ విషయమన్నారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన నాటి నుండి జిల్లా అభివృద్ధి విషయంలో ఎంతో కృతనిశ్చయంతో ఉన్నారన్నారు.ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా కడప నగరాన్ని రాష్ట్రంలో ఆదర్శవంతమైన, సుందరమైన నగరంగా తీర్చిదిద్దుతామన్నారు. రాజీవ్ మార్గ్ (ట్యాంక్ బండ్)ను పట్టణాల తరహాలో అన్ని విధాల మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. కడప వాసుల ఆరోగ్య దృష్ట్యా రాజీవ్ మార్గ్ రోడ్డుకి ఇరుపక్కల మార్నింగ్,ఈవెనింగ్ వాక్ చేసే పాదచారుల కోసం వాకింగ్ జోన్ గా రూపొందిస్తామని తెలిపారు. అలాగే కడప ను మెట్రోపాలిటన్ పట్టణాలకు తీసిపోకుండా రాత్రిపూట 12.30గం వరకు అందు బాటులో ఉండేవిధంగా ఫుడ్ స్ట్రీట్ ను ఏర్పాటు చేసి రాబోయే కాలంలో ఫుడ్ జోన్ గా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణలో

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్ బి. అంజద్ భాష రూ.3.80 కోట్లతో నగరంలోని స్థానిక 20 వ డివిజన్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన.....**

భాగంగా కడప నగరంలోని ప్రధాన మార్గాలలో పార్కింగ్ సమస్యలను పరిష్కరించే విధంగా ఇప్పటికే 16 రోడ్ల విస్తరణ పనులు ప్రారంభించామని తెలిపారు. ఇందులో రెండు ప్రధాన రోడ్లు పూర్తిఅయ్యాయని రాబోవు జులై మాసంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంబోత్సవం చేయబోతున్నట్లు తెలిపారు. అలాగే మరో నాలుగు రోడ్ల విస్తరణ పనులకు టెండర్లు పూర్తయ్యాయని వీటితో పాటు కడప నగరానికి భవిష్యత్ లో ప్రమాదాలు కలుగకుండా వర్షాకాలంలో బుగ్గవంక పరివాహక ప్రాంత ప్రజలు ఎటువంటి ఇబ్బంది పడకుండా బుగ్గవంక కాలువకు 1.5 కిలోమీటర్ల మేర ప్రొటెక్షన్ వాల్ నిర్మాణానికి రూ.50 కోట్లతో రక్షణగా ప్రహరీ గోడ నిర్మాణానికి రాబోయే మాసంలో సీఎం ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.అలాగే భవిష్యత్తులో కడపను ప్రణాళికాబద్ధంగా మరింత అభివృద్ధి చేస్తామన్నారు.ఇందుకు ప్రజల సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కడప మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ లవన్న,20 వ డివిజన్ కార్పొరేటర్ మాధవి, నగర కార్పొరేటర్లు,మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు,వైఎస్సార్సీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నిత్యం ఆరోగ్యంగా ఉండటానికి ఈ పానీయాలు తాగండి...



ప్రతిరోజూ తగినంత నీరు త్రాగటం మొత్తం ఆరోగ్యానికి చాలా మంచిది అలాగే శరీర బరువును తగ్గించడానికి సహాయపడుతుందని సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (సిడిసి) ట్రస్టెడ్ సోర్స్ తెలిపింది. నీరు త్రాగటం వల్ల నిర్జలీకరణాన్ని నివారించవచ్చు, ఇది వృద్ధులకు ఒక నిర్దిష్ట ప్రమాదం. ఎవరైనా సాదా నీటిని ఇష్టపడకపోతే, వారు కొన్ని సిట్రస్ ముక్కలు మరియు పుదీనా ఆకులను జోడించవచ్చు, లేదా ఆకర్షణను పెంచుతుంది, లేదా హెర్బల్ టీలు తాగవచ్చు.రోజుకు 3-5 కప్పుల కాఫీ వినియోగం ప్రమాదాన్ని తగ్గిస్తుంది..టైప్ 2 డయాబెటిస్ అల్జీమర్స్ వ్యాధి పార్కిన్సన్ వ్యాధి హృదయ సంబంధ వ్యాధులు రోజుకి కనీసం రెండు సార్లు షుగర్ లెస్ కాఫీ తాగండి.అలాగే గర్భిణీ మహిళలు ఇంకా పాలిచ్చే మహిళలు కూడా రోజుకి రెండు సార్లు కాఫీ తాగితే హెల్త్ కి చాలా మంచిది. ఇక ఆకుపచ్చ, నలుపు అలాగే ఇతర మూలికలు టీలలోని కాటెచిన్స్ యాంటీమైక్రోబయల్ లక్షణాలను కలిగి ఉండవచ్చు. పుదీనా, చమోమిలే ఇంకా రూయిబోస్ వంటి హెర్బల్ టీలు కెఫిన్ లేనివి మరియు రోజంతా ఎవరైనా హైడ్రేట్ గా ఉండటానికి సహాయపడతాయి.ఇక ఎవరైనా మద్యం సేవించినట్లయితే, అది మితంగా ఉండాలి. ఆడవారికి రోజుకు ఒక పానీయం వరకు, మగవారికి రోజుకు రెండు పానీయాలు వరకు తీసుకోవాల్సిందిగా నైపుణులు సలహా ఇస్తారు. అధికంగా మద్యపానం దీర్ఘకాలిక వ్యాధులు మరియు హింస ప్రమాదాన్ని పెంచుతుంది. అలాగే కాలక్రమేణా, స్వల్ప ఇంకా దీర్ఘకాలిక అభిజ్ఞా పనితీరును దెబ్బతీస్తుంది.కాబట్టి మద్యం మితంగా తాగండి.ఇక జల్జీరా కూడా ఆరోగ్యానికి చాలా మంచిది.జీరా ఇంకా నీటిని ఉపయోగించి జల్జీరాను తయారు చేస్తారు. జీలకర్ర లేదా జీరాను కాల్చి ముతక పొడిగా చేసి నీటిలో కలుపుతారు. జీర్ణక్రియ సమస్యలతో బాధపడే ప్రజలకు ఇది చాలా మంచిది. ఇది తాగితే జీర్ణ క్రియ సమస్యలు తగ్గిపోతాయి. ఇక ముఖ్యంగా వేసవిలో ఈ పానీయం తాగటం చాలా మంచిది. ఇక చల్లటి గాజు జల్జీరాను గల్ప్ చేయండి. ఇక దీనిని తాగండి.ఇక ఎన్నడూ లేని విధంగా అది మీ ఒంట్లో వేడిని తగ్గించేస్తుంది.

# ఏపీ-తెలంగాణ సరిహద్దు చెక్‌పోస్టు వద్ద భారీగా ట్రాఫిక్ జామ్



సూర్యాపేట : సూర్యాపేట జిల్లా కోదాడ మండలం రామాపురం అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టు వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ నెలకొంది. తెలంగాణ ప్రభుత్వం సాయంత్రం 6 గంటల వరకు లాక్‌డౌన్ సడలించడంతో ఏపీ నుంచి రాష్ట్రంలోకి భారీగా వాహనాలు వస్తున్నాయి. దీంతో అప్రమత్తమయిన పోలీసులు తనిఖీలను ముమ్మరం చేశారు. ఈ-పాస్ ఉన్న వాహనాలను మాత్రమే రాష్ట్రంలోకి అనుమతిస్తున్నారు. పాసులు లేని వాహనాలను వెనక్కు పంపుతున్నారు. పోలీసులు అనుమతించకపోతారా.! అనే ఆశతో కొంతమంది వాహనదారులు రోడ్డుపై వాహనాలను నిలిపి నిరీక్షిస్తుండటంతో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. హైదరాబాద్-విజయవాడ జాతీయరహదారిపై రెండు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచాయి. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు.

## వృద్ధులు కు అన్నదానం


దర్శి ప్రకాశం జిల్లా దర్శి లో శ్రీ షిర్డీ సాయిబాబా వృద్ధాశ్రమం లో వృద్ధులు కు ప్రతి రోజు అన్నదానం చేస్తారు. ఈ కార్యక్రమం లో భాగంగా శనివారం పొదిలి మండలం కాటూరి వారి పాలెం వాస్తవ్యులు కాటూరి పవన్ కావ్యశ్రీ జన్మదిన సందర్భంగా సాయిబాబా వృద్ధాశ్రమం లో వృద్ధులకుఅన్నదానం,మరియు బియ్యం,కంది పప్పు 25ఎణ లు, నూనె,పండ్లు,స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వృద్ధాశ్రమ వ్యవస్థాపకులు మస్తాన్ వలి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ వంతు వృద్ధులు కు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో కుటుంబ సభ్యులు తండ్రి కాటూరి రవికుమార్, తల్లి మాధవి లత, తమ్ముడు కాటూరి ఆశ్రత్ మరియు నిర్వాహకులు పాల్గొన్నారు

# హెల్మెట్‌కు తాకిన బంతి.. స్ట్రెచర్‌పై వెళ్లిన రసెల్



అబుదాబి: విండీస్ ఆల్‌రౌండర్ ఆండ్రీ రసెల్.. తన పవర్ హిట్టింగ్‌తో ఎంతోమంది బౌలర్లకు చుక్కలు చూపించాడు. బంతిని బలంగా బాదే రసెల్‌కు షార్ట్‌బాల్ ఆడడంలో కాస్త వీక్‌నెస్ ఉంది. తాజాగా అదే షార్ట్‌బాల్ అతని హెల్మెట్‌కు బలంగా తాకడం.. స్ట్రెచర్‌పై మైదానం వీడేలా చేసింది. వివరాలు.. శుక్రవారం క్వెటా గ్లాడియేటర్స్, ఇస్లామాబాద్ యునైటెడ్ మధ్య మ్యాచ్ జరిగింది.అప్పటికే రెండు సిక్సర్లతో దూకుడు మీద కనిపించిన రసెల్‌కు ఇన్నింగ్స్ 14వ ఓవర్‌లో మహ్మద్ మూసా షార్ట్‌బాల్ వేశాడు. బంతి బౌన్స్ అయి రసెల్ హెల్మెట్‌కు బలంగా తాకింది. దాంతో తన హెల్మెట్ తీసిన రసెల్ గాయం తీవ్రతను చూసుకున్నాడు. ఫిజియో వచ్చి పరీక్షించి ఏం కాలేదు అన్నట్లుగా చెప్పి వెళ్లిపోయాడు. ఆ తర్వాత అదే తరహాలో వేసిన షార్ట్‌బాల్‌ను ఆడే షాట్ ఆడే ప్రయత్నంలో మహ్మద్ వసీమ్‌కు క్యాచ్ ఇచ్చి అవుటయ్యాడు. ఈ దశలో తల పట్టేయడంతో రసెల్ అలానే కింద కూర్చుండిపోయాడు. దీంతో అప్రమత్తమైన సిబ్బంది స్ట్రెచర్ తీసుకొచ్చి రసెల్‌ను దానిపై పడుకోబెట్టి తీసుకెళ్లారు. కాగా రసెల్ గాయం తీవ్రత గురించి ఎక్స్‌రే తర్వాతే తెలియనుంది. దీనికి సంబంధించిన వీడియోనూ పీఎస్‌ఎల్ తన ట్విటర్‌లో షేర్ చేయడంతో వైరల్‌గా మారాయి. అయితే రసెల్ గాయంపై అభిమానులు వినూత్నంగా స్పందించారు." రసెల్ ఇది ఐపీఎల్ కాదు.. పీఎస్‌ఎల్.. నువ్వు ఇంకా ఆ మాయలోనే ఉన్నట్లున్నావు.." అంటూ కామెంట్ చేశారు. ఇక ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన క్వెటా గ్లాడియేటర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 133 పరుగులకు ఆలౌటైంది. గ్లాడియేటర్స్ బ్యాటింగ్‌లో వెదర్‌లాండ్ 43 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా..అజమ్ ఖాన్ 26 పరుగులు చేశాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఇస్లామాబాద్ యునైటెడ్ 10 ఓవర్లలోనే వికెట్ కోల్పోకుండా లక్ష్యాన్ని చేధించి 10 వికెట్ల తేడాతో భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. కొలిన్ మున్రో (36 బంతుల్లోనే 90 పరుగులు; 12 ఫోర్లు, 5 సిక్సర్లు) విధ్వంసం సృష్టించగా.. ఉస్మాన్ ఖవాజా 41 పరుగులతో అతనికి సహకరించాడు.ఈ విజయంతో ఇస్లామాబాద్ యునైటెడ్ 6 పాయింట్లతో మూడో స్థానంలో నిలవగా.. వరుసగా నాలుగో పరాజయంతో క్వెటా ఆఖరి స్థానంలో నిలిచింది. లాహోర్ ఖలాండర్స్ 10 పాయింట్లతో టేబుల్ టాపర్‌గా కొనసాగుతుంది.

# 'బాలీవుడ్'లోకి టాలీవుడ్ స్టార్ యాక్టర్..?



ప్రస్తుతం దక్షిణాది చిత్రపరిశ్రమలో మోస్ట్ వాంటెడ్ మేల్ క్యారెక్టర్ ఆర్టిస్ట్ ఎవరంటే.. జగపతి బాబు పేరే మొదటిగా వినిపిస్తుంది. ఎందుకంటే చైల్డ్ ఆర్టిస్ట్ నుండి హీరోగా సిల్వర్ స్క్రీన్ పై అడుగు పెట్టిన జగ్గుభాయ్.. ఫ్యామిలీ హీరోగా విపరీతమైన లేడీ ఫ్యాన్ ఫాలోయింగ్ సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. మొదట్లో స్టార్ హీరోగా సినిమాలు చేసిన ఆయన ప్రస్తుతం క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా బిజీ లైఫ్ ఎంజాయ్ చేస్తున్నాడు. ఎలాంటి వేషమైనా ఇట్టే మెప్పించగల జగ్గుభాయ్.. త్వరలోనే బాలీవుడ్ సినిమాలో మెరిసేందుకు సిద్ధమవుతున్నాడు. ఇప్పుడు ఉన్నటువంటి జనరేషన్ స్పీడ్ చూసాక ఒక దశలో అవకాశాలు లేక ఇబ్బందిపడ్డట్టు తెలిపిన జగ్గుభాయ్ ఇప్పుడు మోస్ట్ బిజీ ఆర్టిస్ట్ అయిపోయాడు.బోయపాటి దర్శకత్వంలో లెజెండ్ సినిమాతో విలన్గా సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించిన జగ్గూభాయ్.. అప్పటినుండి వెనక్కి తిరిగి చూసుకోలేదు. లెజెండ్ తర్వాత విలన్గా క్యారెక్టర్ ఆర్టిస్టా సౌత్లో ఫుల్ బిజీ అయిపోయాడు. అయితే సౌత్ లో ఏ భాష నుండి ఆఫర్ వచ్చినా జగ్గుభాయ్ ఎల్లప్పుడూ సిద్ధమే అంటున్నాడు. అందుకే తమిళ మలయాళం కన్నడ తెలుగు అనే తేడాలేకుండా వరుసగా చేసుకుంటూ పోతున్నాడు. కానీ తాజాగా జగ్గుభాయ్ పేరు బాలీవుడ్ లో మారుమోగనుందా అంటే అవుననే అంటున్నాయి సినీవర్గాలు. ఎందుకంటే ఇటీవలే బాలీవుడ్ స్టార్ అక్షయ్ కుమార్ నుండి పిలుపు వచ్చిందట.అయితే ఆ సినిమాలో జగపతిబాబును విలన్‌గాఎంపిక చేసినట్లు బాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. మరి ఇంతకీ బాలీవుడ్ సినిమా ఓకే అయిందో లేదో తెలియదు కానీ జగ్గుభాయ్ క్యారెక్టర్ పై మాత్రం రూమర్స్ హల్చల్ చేస్తున్నాయి. బాలీవుడ్ వర్గాలు విలన్ రోల్ అంటుండగా.. టాలీవుడ్ వర్గాలలో హీరో తండ్రి క్యారెక్టర్ చేయనున్నట్లు టాక్ నడుస్తుంది. ప్రస్తుతం బాలీవుడ్ హీరోలు కూడా సౌత్ స్టార్స్ పై దృష్టి పెడుతున్నారు. అందుకే ఒక్కో సినిమాలో ఒక్కో సౌత్ స్టార్ కనిపిస్తున్నారు. ఇటీవలే అమీర్ ఖాన్ సినిమాలో నాగచైతన్య ఛాన్స్ అందుకున్నాడు. ఇప్పుడు జగ్గుభాయ్ పేరు వినిపించే సరికి ఈ వార్తలపై ప్రేక్షకులలో ఆసక్తి నెలకొంది. అయితే సినిమా ఏంటి.. దర్శక నిర్మాతలు ఎవరు అనే వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ప్రస్తుతం జగ్గుభాయ్ చేతినిండా సౌత్ సినిమాలు ఉన్నట్లు సమాచారం.




# ముద్దుగుమ్మలు ఒకరికి ఒకరు సారి



ఉత్తరాది బుల్లి తెర నటుడు పెర్ల్ వి పూరి రేప్ కేసు సంచలనంగా మారింది. అతడు పలు మార్లు రేప్ చేశాడంటూ మైనర్ బాలిక తల్లిదండ్రులు ఫిర్యాదు చేయడంతో ముంబయి పోలీసులు నటుడిని అరెస్ట్ చేశారు. ఇప్పటికే ఈ కేసు విషయమై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఈ సమయంలోనే కొందరు పెర్ల్ వి పూరి కు మద్దతుగా మరి కొందరు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు. ఈ సమయంలో బుల్లి తెర ముద్దుగుమ్మలు ఇద్దరు నియా శర్మ మరియు దేవోలీనా భట్టాచార్జీ లు కూడా ఈ చర్చను మరింతగా హీట్ పెంచారు.సోషల్ మీడియాలో నియా శర్మ ఇటీవల పెర్ల్ వి పూరి కు మద్దతుగా నిలిచింది. అమ్మాయిలు అనవసరంగా ఇలాంటి ఆరోపణలు చేయడం ఏమాత్రం సబబు కాదు. ఇలాంటి ఆరోపణల వల్ల నిజమైన దోషులకు శిక్ష పడే అవకాశం ఉండదని.. ఈ విషయంలో తాను పెర్ల్ వి పూరి కి పూర్తి మద్దతుగా నిలుస్తాను అంటూ ప్రకటించింది. నియా శర్మ వ్యాఖ్యలపై దేవోలీనా భట్టాచార్జీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అనవసర ఆరోపణలు అంటూ నియా చేసిన వ్యాఖ్యలను తప్పుబడుతూ దేవోలీనా సోషల్ మీడియా ద్వారా దుబయ్యబట్టింది. ఇద్దరి మధ్య వైరం మరీ ముదిరింది. ఒకరిని ఒకరు వ్యక్తిగతంగా దూషించుకునే వరకు వెళ్లింది.పరిస్థితి మరీ సీరియస్ అవ్వడంతో నియా శర్మ మరియు దేవోలీనా భట్టాచార్జీలు ఒకరికి ఒకరు క్షమాపణలు చెప్పుకున్నారు. మొదటగా నియా శర్మ స్పందిస్తూ.. ఈ వివాదాన్ని ముగించాలనే ఉద్దేశ్యంతో క్షమాపణ చెప్పేందుకు ముందుకు వచ్చాను. నాను క్లోజ్ గా భావించే వారు నా వాదనను తప్పుబట్టారు. అందుకే నేను దేవోలీనా భట్టాచార్జీ కి క్షమాపణలు చెబుతున్నాను అంటూ సోషల్ మీడియాలో పేర్కొంది. ఈ వివాదం ఇంతటితో ముగియాలని ఆమె భావించింది. నియా శర్మ క్షమాపణను యాక్సెప్ట్ చేస్తున్నట్లుగా దేవోలీనా పేర్కొంది. ఈ విషయంలో తన వాదన కూడా సరిగా లేని కారణంగా నియా శర్మకు క్షమాపణలు చెబుతున్నానని పేర్కొంది. మొత్తానికి వీరిద్దరి మధ్య మాటల యుద్ధం క్షమాపణలతో సర్దుమనిగినట్లయ్యింది

# బతుకుతామనే ఆశను కోల్పోయాం: హంసానందిని



కరోనా మహమ్మారి చిన్న, పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరినీ ఇబ్బంది పెట్టింది.. పెడుతోంది. కొందరి ప్రాణాలు తీసుకెళ్లిపోయింది. మరి కొందరు ప్రాణాలు పోగొట్టుకునే స్టేజ్ వరకు వెళ్లి ఎలాగోలా ప్రాణాల్ని కాపాడుకున్నవారు ఉన్నారు. ఇంత వరకు మందు కనిపెట్టని ఈ మహమ్మారితో చాలా జాగ్రత్తగా ఉండాలంటూ నటి హంసానందిని చెప్పుకొచ్చింది. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటే హంసానందిని.. ఈ మధ్య కొన్నాళ్లు.. అస్సలు అప్‌డేట్ ఇవ్వలేదు. దీంతో ఆమె కూడా కరోనా బారిన పడినట్లుగా భావించారు. నెటిజన్లు భావించినట్లుగానే.. తనే కాకుండా తన కుటుంబం మొత్తం కరోనా బారిన పడినట్లుగా హంసానందిని తెలిపింది.దాదాపు 25 రోజుల పాటు హాస్పిటల్‌లో ట్రీట్‌మెంట్ తీసుకున్న తర్వాత.. క్షేమంగా ఇంటికి చేరుకున్నామని.. హంసానందిని ట్వీట్ చేసింది. ఈ 25 రోజులు నరకం చూశామని, బతుకుతామనే ఆశను కూడా కోల్పోయామని చెబుతూ.. దేవుడి దయ, స్నేహితుల, బంధువుల ప్రార్థనలతో, డాక్టర్ల సహకారంతో మళ్లీ క్షేమంగా బయటపడ్డామని హంసానందిని తెలిపింది. అందరూ ఎంతో జాగ్రత్తగా ఉండాలి.. లేదంటే చాలా తీవ్రమైన పరిస్థితులను ఫేస్ చేయాల్సి వస్తుందని గమనించాలని హంసానందిని కోరింది.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**